

# సీఎం రేవంత్ రెడ్డి జిల్లా టూర్ షెడ్యూల్

2లో...

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 08, ఫిబ్రవరి 2026 16 పేజీలు



# సీఎం సాబ్.. జర దేఖో..!

2 లో..

- సీఎంకు స్వాగతం పలుకుతున్న సమస్యలు
- బైపాస్ రోడ్డు, మెడికల్ కాలేజీ శాశ్వత భవనల నిర్మాణంపై అడుగు ముందుకు పడని వైనం
- సింగరేణి కార్మికుల సమస్యలపై సీఎం ప్రకటన చేసేనా...?
- భూపాలపల్లి జిల్లా రద్దుకు చెక్‌పెట్టేనా...?
- సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనపై కోటి ఆశలు పెట్టుకున్న జిల్లా ప్రజలు



## నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7ః** సీఎం రేవంత్‌రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నేడు పర్యటించనున్నారు. అధ్యాత్మిక పర్యటనతో పాటు, మునిసిపాలిటీ ఎన్నికల ప్రచార సభలో సీఎం పాల్గొనున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఎన్నికల ప్రచారం కోసం జిల్లాకు వస్తున్న రేవంత్‌రెడ్డికి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రేండేళ్ల పూర్తి అయిన భూపాలపల్లి ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్న బైపాస్ రోడ్డు నిర్మాణంకు అడుగు ముందుకు పడని వైనం నెలకొంది. సింగరేణి, జెన్కో భూనిర్వాసిత గ్రామాలైన గడ్డిగానిపల్లి,పరుశురాంపల్లి, దుబ్బపల్లి తరలింపుపై



# అభివృద్ధి కోసం మీ ఓటు

15లో...

- 12/12మున్సిపాలిటీ వార్డులు కైవసం
- తండాలను గ్రామ పంచాయతీ లుగా మారుస్తా
- 100 పడకల ఆసుపత్రి కట్టడం ఖాయం
- వరదన్నపేటలో సబ్ జైలు...
- త్వరలో సబ్ కోర్ట్ పనులు ప్రారంభం
- అన్ని రంగాల అభివృద్ధికి కృషి
- వరదన్నపేటలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు

**హన్మకొండ బ్యూరో.ఫిబ్రవరి 7.(ప్రభాతవార్త)** భవిష్యత్ అభివృద్ధి కోసం మీరు ఓటు వేసుకోవాలి అని వర్ధన్నపేట శాసనసభ్యుడు నాగరాజు కోరారు.శనివారం వరదన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల వేల ప్రభాతవార్తకు ప్రత్యేక ఇంటర్వ్యూ లో మాట్లాడారు. తండాలను గ్రామ పంచాయతీ గా మారుస్తా... ముఖ్యంగా వరదన్నపేట మున్సిపాలిటీ లో 4,5,6,వార్డులు తండా ప్రాంతం అని అక్కడ అభివృద్ధి సరిగ్గా జరగడం లేదని అన్నారు. మున్సిపాలిటీ ఫండ్స్ సక్రమంగా వినియోగం కావడం లేదని అయన అన్నారు. 4,5,6 వార్డులను రాబోయే



16 లో..

## మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త : 7 ఫిబ్రవరి.** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్లు, సీల్స్, స్టేషనరీ, పోలింగ్‌కు అవసరమైన ఇతర సామగ్రిని

# సీఎం సబ్ జరా ధేకో.....!

### మొదటి పేజీ తరువాయి..

జాప్యం జరుగుతుండటంతో బాధిత గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాకు మంజూరైన మెడికల్ కాలేజీకి శాశ్వత భవన సముదాయం లేకపోవడం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా రద్దు అవుతుందానే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం జిల్లా సమస్యల పరిష్కరంకు హామీ ఇవ్వడంతో పాటు జిల్లా రద్దు ప్రచారంకు చెక్ పెడుతారో చూడాలి.

### సమస్యల స్వాగతం

సీఎం హోదాలో తొలిసారి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి నియోజకవర్గంకు మొదటిసారి వస్తున్న రేవంత్‌రెడ్డికి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచిన ఇప్పటి వరకు జిల్లాలో కొన్ని సమస్యలు అలాగే ఉండటంతో జిల్లాకు వస్తున్న సీఎంపైనే ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. జిల్లా వరప్రదాయినిగా ఉన్న సింగరేణిలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్స్ ప్రధానంగా వినిపిస్తున్నాయి. సింగరేణిలో మీతిమిరిన రాజకీయజోక్యంను తగ్గించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వారసత్వ ఉద్యోగాల్లో కార్మికుల కుటుంబాలకు మెడికల్ బోర్డ్ తీరని అన్యాయం చేస్తుందాని అర్హత కలిగిన అన్‌ఫిట్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది నుంచి భూపాలపల్లి డివిజన్‌కు చెందిన 200 మందికి పైగా కార్మికులు అన్‌ఫిట్‌కోసం ఆప్లై చేసుకుంటే కేవలం 23 మందికి మాత్రమే మెడికల్ బోర్డ్ అనుమతి ఇవ్వడంతో అర్హత కలిగిన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడినట్లు అయ్యింది. దీంతో పాటు సింగరేణి ప్రభావిత గ్రామాలపైన గడ్డిగానిపల్లి, పరుశురాంపల్లి గ్రామాలను తరలించకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జెన్కో ప్రభావిత గ్రామం అయిన దుబ్బపల్లి గ్రామం తరలింపు సమస్య ఏండ్లుగా సాగుతున్న ఇంకా పరిష్కరం కాలేదు. పరిహారం మాత్రమే అందించిన అధికారులు పునరావసం కల్పించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

### బైపాస్ రోడ్డు, మెడికల్ కాలేజీ శాశ్వత నిర్మాణాలపై ప్రకటన చేసేనా..

భూపాలపల్లి పట్టణ ప్రజల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణంకు ఇప్పటి వరకు అడుగు ముందుకు పడిన ధాఖాలలు లేవు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందట అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బైపాస్ రోడ్డు నిర్మాణంకు 88 కోట్లతో మంజూరు చేయించాడు. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రెండు వరుసలుగా నిర్మించాలని ప్రతిపాదించిన బైపాస్‌రోడ్డు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్అండ్‌బీ నుంచి





ఎన్‌హెచ్‌కు మారింది. ఎన్‌హెచ్ ఆధ్వర్యంలో 4లైన్ల రోడ్డుగా నిర్మించేలా అనుమతులు ఇప్పించారు. సుమారు. 500 కోట్ల వ్యయంతో 23 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం జరుగనున్నట్లు ఎన్‌హెచ్ అధికారులు వెల్లడించిన ఇప్పటి వరకు టెండర్ల ప్రక్రియ కుడా మొదలు కాలేదు. నిత్యం ఇసుక లారీల రాకపోకలతో పాటు జిల్లా సరిహద్దుగా ఉన్న మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బైపాస్ రోడ్డు అందుబాటులోకి వస్తే పట్టణ ప్రజలకు కాస్త ఊరట లభిస్తోంది. దీంతో పాటు 2023 సంవత్సరంలో జిల్లాకు మంజూరు అయిన మెడికల్ కాలేజీకి శాశ్వత భవనంలేక కేంద్రం మంజూరుచేసిన 250 పడకల ఆస్పత్రిలో తాత్కలికంగా తరగతులు నిర్వహిస్తున్నారు. మెడికల్ కాలేజీ క్యాంపస్ నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం మంజూరుచేసిన రూ.108 కోట్లకు సంబంధించి ఇప్పటి వరకు పనులు ప్రారంభం అయిన ధాఖాలలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గతేడాది ప్రారంభించిన హాస్టల్ పనులు ప్రారంభ దశలోనే ఉండటంతో రామప్ప క్వార్టర్స్‌లో విద్యార్థులకు హాస్టల్ సర్దుబాటుచేశారు. జిల్లాకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి భూపాలపల్లి బైపాస్, మెడికల్ కాలేజీ శాశ్వత భవనాల ఏర్పాటుపై ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

### ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమలేవి

గణపురం మండలం గాంధీనగర్ వద్ద మంత్రులు శ్రీధర్‌బాబు తదితరులతో అట్టహాసంగా శంకుస్థాపన చేసిన ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటులో ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదు. ఇండస్ట్రీయల్ పార్క్‌ను త్వరగా ఏర్పాటుచేసి ఈప్రాంత యువతకు ఉపాధి కల్పిస్తామన్న ప్రభుత్వ పెద్దల మాటాలు ఆచరణకు



నోచుకోలేదు. 2024 ఆగస్టు 24వ తేదిన శంకుస్థాపన చేసిన ఇండస్ట్రీయల్ పార్క్‌లో ఇప్పటి వరకు మౌలికవసతులు కల్పించి పరిశ్రమలను ఆకర్షించేందుకు చేసిన పనులు మాత్రం శూన్యంగానే ఉన్నాయి. టిజిఏఐసీ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల్లో నెమ్మదిగా సాగుతుండటంతో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుచేసేదెప్పుడు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇండస్ట్రీయల్ పార్క్ అందుబాటులోకి వస్తే సుమారు 2వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇండస్ట్రీయల్ పార్క్‌ను పనులను వేగవంతం చేయాలని జిల్లాలోని నిరుద్యోగ యువత కోరుతున్నారు.

గాంధీనగర్ వద్దే శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు ప్రారంభించేలా సీఎం ఆదేశాలు ఇస్తారో చూడాలి. జిల్లా కేంద్రంలోని లారీ అడ్డను సిటీ బయటకు మార్చేలా సీఎం ఆదేశాలివ్వాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### హైడ్రా తరహా వ్యవస్థల ఏర్పాటుకు డిమాండ్స్

రాష్ట్ర రాజధాని హైదారాబాద్‌లో నీటి వనరులను సంరక్షించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రా వ్యవస్థతో ప్రభుత్వంకు మంచిపేరు వచ్చిన విషయం తెలిసిందే. హైదారాబాద్ లానే జిల్లాలోని అన్ని చెరువుల రక్షణకు హైడ్రా తరహా వ్యవస్థను అందుబాటులోకి తేవాలనే డిమాండ్స్ వినిపిస్తున్నాయి. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గోరంట్లకుంట, తుమ్మల చెరువు, బొబ్బగట్టు మాటు, ఎర్రచెరువులు కబ్జాకు గురవుతుండటంతో హైడ్రా(హైదారాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్‌అసిస్ట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) తరహాలో భూపాలపల్లిలో భూద్రా( భూపాలపల్లి డిజాస్టర్ రెస్పాన్స్ అండ్‌అసిస్ట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### జిల్లా రద్దు ప్రచారంపై స్పందిస్తారా....

మునిసిపాలిటీ ఎన్నికల ప్రచారంలో అభివృద్ధిపై జరుగుతున్న ప్రచారం కంటే భూపాలపల్లి జిల్లా రద్దు అవుతుందనే ప్రచారం బలంగా జరుగుతుంది. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జిల్లా రద్దు కాదు అని ప్రకటన చేస్తున్న, జిల్లా రద్దు అవుతుందని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, విపక్షం బిజెపి బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాయి. దీంతో పట్టణ ఓటర్లకు జిల్లా రద్దు అవుతుందా.... లేక కొనసాగుతుందా అనే సందిగ్ధంలో ఉండిపోయారు. మునిసిపాలిటీ ఎన్నికల ప్రచారంకు వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు జిల్లాపై ఎటువంటి వాఖ్యాలు చేయకపోవడంతో జిల్లా రద్దు అవుతుందనే ప్రచారం భూపాలపల్లి పట్టణంలో జోరుగా సాగుతుంది. మునిసిపాలిటీ ఎన్నికల ప్రచారంకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా రద్దుపై స్పందించి రద్దు ప్రచారం కొట్టివేస్తారో లేక... స్పందించకుండా ప్రజలను సందిగ్ధంలో ఉంచుతారో చూడాలి.

# సీఎం రేవంత్ రెడ్డి జిల్లా టూర్ షెడ్యూల్



**జయశంకర్ భూపాలపల్లి ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:**

సీఎం రేవంత్ రెడ్డి నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా సీఎం రెండు ప్రాంతాల్లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి మధ్యాహ్నం 12.50 గంటలకు హైదరాబాద్‌లోని నివాసం నుండి బేగంపేట విమానాశ్రయానికి చేరికొని అక్కడి నుంచి 2.00 గంటలకు హెలికాప్టర్ ద్వారా రేగొండ మండలం కోటంచ గ్రామం చేరుకుంటారు. 2.40 గంటల వరకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శనం చేసుకొని గెస్ట్ హౌస్, ఇతర ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల కోసం రామప్ప క్వార్టర్స్ వద్ద ఏర్పాటు చేసిన సభ వద్దకు 3.15 గంటలకు చేరుకొని పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం 5.10 గంటలకు చెల్పూర్ నుండి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం..

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**

సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ



చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తువుల వితరణ



**నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించి సాకారాల అందించే దాతల సహకారం ఎంతో గొప్పదని మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు. మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల రంగాపురం లో విద్యను అభ్యసిస్తున్న బాలబాలికలకు ప్రతాపగిరి వైష్ణవి రావు అందించిన క్రీడా దుస్తుల వితరణ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి అనురాధ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యార్హతలు అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్య సామర్థ్యాలవారీగా అందుతుందని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడంలో దాతలు ముందుండాలని ఆమె కోరారు. రంగాపురం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేసిన ప్రతాపగిరి గోవర్ధన్ దీప దంపతులను ఆమె అభినందించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ రంగాపురం ప్రధానోపాధ్యాయుడు యాకూబ్ రెడ్డి. ఉపాధ్యాయులు స్వరాజ్యం,శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు.

# ఎన్నికల నిబంధనలను తుచాతప్పకుండా పాటించాలి

## -ఏసీపీ పున్నం రవీందర్‌రెడ్డి



**నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

ఎన్నికల నియమ నిబంధనలను తుచాతప్పకుండా పాటించాలని ఏసీపీ రవీందర్‌రెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణంలో వినియోగదారుల సమాచార కేంద్రం కమిటీ మరియు స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మునిసిపాలిటీకి సంబంధించిన ఎన్నికల ఓటరు చైతన్య కరపత్రాన్ని ఏసిపి పున్నం రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ కె భాస్కర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు తుచా తప్పక పాటించాలని, ముఖ్యంగా మైకులు అన్ని పార్టీలు గృహ నివాసాలలో పగలు 55 డెసిబుల్స్ ,రాత్రి 45 డెసిబుల్స్, ఆసుపత్రులు స్కూల్ల ఏరియాలో 50 పగలు 40 రాత్రి డేసి బుల్స్ దాటితే జప్తు చేయడం లక్ష రూపాయల వరకు పెనాల్టీ వేయడం ఇంకా అభ్యర్థి అర్హత కోల్పోవడం అట్లే బహుమతులు ,డబ్బులు ,మద్యంపంచరాదని పర్మిషన్ లేకుండా ర్యాలీలు సమావేశాలు పెట్టరాదని ఉల్లంఘించినచో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆర్టికల్ 324 మరియు ఐపిసి సెక్షన్ 123, 171 మొదలైన సెక్షన్ల ద్వారా అర్హత కోల్పోవడం జర్మనాలు ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్షలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వినియో గదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఏఎస్ఆర్ సేవా సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్, ఎస్సీ, ఎస్టీ కన్వీనర్ బోయిన వెంకటస్వామి పాల్గొన్నారు.




# ఇంటి పన్నులు వందశాతం వసూలు అయ్యేలా చేయాలి



**దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

గ్రామాల్లో ఇంటి, నల్లా పన్నులు వంద శాతం పూర్తయ్యేలా చేయాలని డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చేసుకోవాలన్నారు. ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజి అయినట్లయితే మరమ్మత్తులు చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, వైనాల రాజు, నూనె వేణుప్రసాద్, శశిధర్, సంతోష్‌కుమార్, పులి రఘుపతి, వైనాల యాదగిరి, రాజేష్, కవిత, ఎస్‌కే యాస్మిన్, కావ్య, యాదలక్ష్మి, వాణి, శివకుమార్, సతీష్‌కుమార్, అనిల్, అశోక్‌రెడ్డి, స్పందన, ప్రవీణ్‌కుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బోల్ల సాంబలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతురాలి కుటుంబాన్ని కుమారుడు బోల్ల రమేష్‌ను స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించారు. ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో ఉపసర్పంచ్ నగనబోయిన కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ రంగంలో సరికొత్త చరిత్ర

**నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



ప్రకృతిహితంగా ఎలాంటి ఇందన ఖర్చు మరే ఇతర ఖర్చు లేకుండా సోలార్ విద్యుత్తు విప్లవాన్ని కొనసాగిస్తున్న ఈ రోజుల్లో నేడు సోలార్ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించబడింది. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన పెద్ది గణేష్ రెడ్డి. వరంగల్ పట్టణంలో శ్రీ బాలాజీ సోలార్ ఎనర్జీ సంస్థ ను నెలకొల్పి. మేనేజింగ్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. సోలార్ విద్యుత్ ద్వారా అనేక రకాల ఉపయోగాలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికి సోలార్ వెలుగులు నింపే కార్యక్రమం చేపట్టాడు. శనివారం గ్లోబల్ సోలార్ ఎక్స్ పో 2026 లో తెలంగాణలోని వరంగల్ జిల్లా డైమండ్ ములుగు జిల్లా డైమండ్, సిద్దిపేట జిల్లా ప్లాటినం, జనగామ గోల్డ్ గా నాలుగు అవార్డులను ఈ సంస్థ దక్కించుకుంది. తెలంగాణకి ఆదర్శంగా నిలుస్తూ ఇంటింటికి సవర వెలుగులు పంచుతున్న శ్రీ బాలాజీ సోలార్ ఎనర్జీ సంస్థను మండల ప్రజలు అభినందించారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రమే కాక ఇతర రాష్ట్రాలు జాతీయస్థాయిలో మరిన్ని అవార్డులను అందుకొని ప్రకృతి హితమైన సోలార్ రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరింత అభివృద్ధి చేసే విధంగా ముందుకు సాగాలని మండల ప్రజలు కోరారు.

# షార్ట్ సర్క్యూట్తో స్కూల్ బస్సు దగ్ధం.

## అప్రమత్తమైన డ్రైవర్. 15 మంది విద్యార్థులు సురక్షితం.

**చిట్యాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ;**

మండలంలోని జూకల్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ సంభవించి శనివారం సాయంత్రం స్కూల్ బస్సు దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తతతో 15 మంది విద్యార్థులను కిందికి దింపారు. ఈ సంఘటనతో విద్యార్థుల తల్లితండ్రుల్లో ఆందోళన కలిగించింది. వివరాల్లోకి వెళితే మండలంలోని చల్లగరిగ రైజింగ్ సన్ పాఠశాలకు చెందిన స్కూలు బస్సు సాయంత్రం పాఠశాల ముగియగానే విద్యార్థులతో బయలుదేరింది. చల్లగరిగ నుండి బయలుదేరిన స్కూల్ బస్సు జూకల్ వద్ద కొంతమంది విద్యార్థులను ఇళ్లకు చేర్చింది, అక్కడినుండి చిట్యాల వైపు వస్తున్న క్రమంలో జూకల్ గ్రామ శివారు డిబిఎం 38 కెనాల్ వద్ద బస్సులో షార్ట్ సర్క్యూట్ సంభవించి, పొగ వచ్చినట్లు డ్రైవర్ గడల సాంబయ్య తెలిపాడు. బస్సులో ప్రమాదం పొంచి ఉందని గమనించి సుమారు 15 మంది విద్యార్థులను కిందికి దింపినట్లు తెలిపారు. అనంతరం పొగ కూడిన మంటలు తీవ్రమై స్కూల్ బస్సు పూర్తిగా కాలిపోయినట్లు డ్రైవర్ చెప్పాడు. ఈ సంఘటనతో స్కూలుకు వెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురై సంఘటన స్థలానికి పరుగులు తీశారు. తమ పిల్లలు క్షేమంగా ఉండడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సుల మూలంగా తమ పిల్లలకు ప్రమాదం పొంచి ఉంటుందని, జిల్లా అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కనబరచాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నాను. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని గమనించారు. స్కూల్ బస్సులో జరిగిన షార్ట్ సర్క్యూట్ మూలంగానే బస్సు కాలిపోయి ఉంటుందని డ్రైవర్ సాంబయ్య ఇచ్చిన సమాచారాన్ని నమోదు చేసుకున్నారు. స్కూల్ యజమాని ప్రస్తుతం అందుబాటులో లేదని, ఆయన ఇచ్చే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.



# న్యాయవ్యవస్థ ముందు అందరు సమానులే

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మళ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

ఎలాంటి తారతమ్యాలు లేకుండా చట్టం న్యాయ వ్యవస్థ ముందు ప్రజలంతా సమానమే అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీ.బీ నిర్మళ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామ పంచాయతీ ఆవరణంలో శనివారం గ్రామ న్యాయ సంరక్షణ మద్దతు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జడ్జి కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి న్యాయం కల్పించి హక్కులు పొందాలని లక్ష్యంతోనే ఈ కేంద్రాలు ఏర్పాటు అయ్యాయన్నారు. ఎంతో మంది గ్రామీణ ప్రాంతాలలో మహిళలు, వృద్దులు, పేదలు, వికలాంగులు ఎస్టీ, ఎస్సీ వర్గాల ప్రజలు న్యాయవ్యవస్థకు దూరం ఉంటున్నారన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దేశవ్యాప్తంగా అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతుందన్నారు. న్యాయ వ్యవస్థ నేరుగా మాట్లాడటం, కోర్టులో ప్రజల వద్దకు వస్తున్నాయన్నారు. కోర్టులు న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న భయం అపోహలను తొలగిస్తామన్నారు. గ్రామ కేంద్రాల ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందన్నారు. ఇలాంటి కేంనరదాలను వినియోగించుకొని ప్రజలు తమ యొక్క న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కాగా ప్రతి శనివారం పారాలీగల్ వాలంటీర్ ద్వారా ప్రజలకు న్యాయ సలహాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, మండల తహసీల్దార్ అబీద్‌అలీ, గ్రామ సర్పంచ్ దార రంజిత్, ఆర్ఐ రషీద్, పారాలీగల్ వాలంటీర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన శుద్ది చేసి విత్తితే మేలైన పంటలు

**దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయని మండల వ్యవసాయాధికారి గాజుల శ్యామ్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో రైతు బోగ సురేష్ పొలంలో వరిలో క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాటు వేసే సమయంలో సోడోమోనస్ వాడేవిధానం దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నాటువేసే ముందు సోడో మోనస్‌ను కలిపి నీటిలో ముంచి వేస్తే ఎలాంటి బ్యాక్టీరియా దరిచేరదన్నారు. మొక్కల పెరుగుదల తెగుళ్లనివారణకు పనిచేస్తుందన్నారు. తెగుళ్ల నివారణకు విత్తనాల ద్వారా సంక్రమించే శిలీంద్రియ ఫంగస్ వ్యాదులను సమర్ధవంతంగా అరికడుతుందన్నారు. ఏరుకుల్లు కాండం కుల్లు, ఆకుమచ్చ తెగుళ్ల వంటి వ్యాదుల నివారణకు తోడ్పడుతుందన్నారు.రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సోడోమోనస్ సైకోడర్మా సబ్సిడీలో అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు హనుమంతు, భారతి, విజయ్ ,రాజేష్, రైతులు, గాదె మహేంద్, నీలం వెంకటేష్, నాగులగాని రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.






# సీఎం కప్‌లో కాటారం మండల బాలికల ప్రభంజనం

**-క్లీన్ స్వీప్‌తో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం..!**

**కాటారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గ కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా జరిగిన నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడల్లో కాటారం మండలం తన ఆధిపత్యాన్ని చాటుకుంది. పది మండలాల నుంచి వచ్చిన జట్లతో హోరాహోరీగా సాగిన ఈ టోర్నమెంట్‌లో, కాటారం మండల బాలికల జట్లు అద్భుత ప్రతిభను కనబరిచి కబడ్డీ, కోకో, వాలీబాల్ విభాగాల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

**-బంగారు పతకాలతో మెరిసిన కాటారం..**



నియోజకవర్గంలోని 10 మండలాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో కాటారం బాలికలు అన్ని విభాగాల్లోనూ పైచేయి సాధించి గోల్డ్‌మెడల్స్ సాధించారు. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి 'ఓవరాల్ ఛాంపియన్‌షిప్' ట్రోఫీని గెలుచుకోవడం విశేషం.

ఈసందర్భంగా డివైఎస్ఓ సురేష్, మంథని ఎంపీడీఓ శ్రీజ, టోర్నమెంట్ ఇంచార్జ్ కొమురోజు శ్రీనివాస్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి సీఎం కప్ వేదికగా నిలిచిందని, కాటారం విద్యార్థుల ప్రదర్శన స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

**-విజేతలకు అభినందనల జల్లు..**

ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన మండల కన్వీనర్ గురుసింగ విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు మంతెన శ్రీనివాస్, మజిమ, రాజేశ్వరి, రాధా, వీరన్న, శ్రీవిద్య, కోచ్‌లు వెంకటేష్ కఠోర శ్రమ, వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు పేర్కొన్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నియోజకవర్గ ప్రముఖులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాళేశ్వరం పాత నక్ష గొలుసు రహదారికి హద్దుల నిర్ణయం..!

**మహదేవపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ ఆదేశాల మేరకు కన్నెపల్లి బ్రిడ్జ్ రోడ్డు నుంచి మధునపోచమ్మ చెట్టు, ఎయిర్‌టెల్ టవర్ వరకు పాత నక్ష గొలుసు రహదారిని సర్వే చేసి ఫార్మేషన్ రోడ్డు వేయడానికి రెవెన్యూ శాఖ హద్దులు నిర్ణయించింది. కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహదేవ్‌పూర్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ సాయిలు, ఏఈ సతీష్, మహదేవ్‌పూర్ నాయబ్ తహసీల్దార్, ఆర్ఐలు, సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, వీపీఓ శ్యామ్, రైతులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో పాత నక్షా రహదారికి పునరుద్ధరణ

**-మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో నెరవేరుతున్న దశాబ్దాల కల**

**మహదేవపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



కాళేశ్వరం ప్రాంత రైతులు, ప్రజల దశాబ్దాల కల నెరవేరుతోంది. కన్నెపల్లి నుండి కాళేశ్వరం వరకు ఉన్న పాత నక్షా రోడ్డును పునరుద్ధరించి, 33 ఫీట్ల వెడల్పుతో నూతన రహదారి నిర్మాణానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**-మార్కింగ్ పనులు పూర్తి..:** పూర్వం ఉన్న నక్షా (మ్యాప్) ప్రకారం రోడ్డును వెలికితీసే క్రమంలో, శనివారం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి 33 ఫీట్ల మేర మార్కింగ్ (ముగ్గు పోసే కార్యక్రమం) చేశారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే రైతులకు తమ పొలాలకు వెళ్లడానికి సులభతరమవడమే కాకుండా, ఊరి ప్రజలకు రాకపోకలు మెరుగుపడనున్నాయి.

**-కాళేశ్వరం 'రింగ్ రోడ్'గా అభివృద్ధి..:** ఈ రహదారిని కాళేశ్వరం గ్రామస్తులు తమ 'రింగ్ రోడ్డు'గా అభివర్ణిస్తున్నారు. వందల ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించినందుకు ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి శ్రీధర్ బాబుకు, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, కన్నెపల్లి(మెట్‌పల్లి) సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవ రెడ్డిలకు గ్రామ ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ రహదారి నిర్మాణం వల్ల ఈ ప్రాంత అభివృద్ధి మరింత వేగవంతం కానుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

**-ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ..:** మార్కింగ్ కార్యక్రమంలో కాళేశ్వరం ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ..'రైతుల కలలను సాకారం చేస్తున్న అభివృద్ధి ప్రధాత శ్రీధర్ బాబుకి కాళేశ్వరం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు' అని తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత**

**-మద్దులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు**

**మహదేవపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో 'అక్షరాభ్యాసం', అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులతో పాటు అందరినీ సంతోషపరిచారు. పౌష్టికాహారం, విద్యా ఆసక్తిపై ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్పుల సరిత మాట్లాడుతూ..గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం ద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం మద్దులపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన నూతన సర్పంచ్ ఎల్పుల సరితను అంగన్‌వాడీ సిబ్బంది శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుచరిత, శ్రీకల, హెచ్ఈవో నాగరాజు, ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్ స్వరూప, తల్లిదండ్రులు, చిన్నారులు అందరూ సమర్థవంతంగా పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**మహాముత్తారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మహాముత్తారం గ్రామానికి చెందిన తాటి బాలక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మహాముత్తారం సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు శనివారం దశదిన కర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మహాముత్తారం టౌన్ యూత్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు మాడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా యూరియా బుకింగ్

**-రైతులకు సరికొత్త 'ఫెర్టిలైజర్ యాప్'పై అవగాహన**

**-కాటారం రైతువేదికలో వెబ్ ఎక్స్ ద్వారా అధికారుల సమీక్ష**

**కాటారం/మహాముత్తారం/ మహదేవపూర్, ప్రభాతవార్త**



రైతులు తమ సాగు అవసరాలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా, సులభతరంగా పొందేందుకు వీలుగా వ్యవసాయ శాఖ సరికొత్త 'ఫెర్టిలైజర్ బుకింగ్' యాప్‌ను అందు బాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ పనితీరు మరియు వినియోగంపై శనివారం కాటారం రైతువేదికలో మహదేవపూర్ డివిజన్ వ్యవసాయ అధికారులకు, డీలర్లకు వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**-నేటి నుండి బుకింగ్స్ ప్రారంభం..:** ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..రైతులు నేటి నుండి తమకు కావలసిన యూరియా బస్తాలను ఈ యాప్ ద్వారా ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. పట్టా పాస్ బుక్ మరియు ఆధార్ కార్డులను పంట నమోదు యాప్‌తో అనుసంధానించడం ద్వారా ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.

**-డీలర్లకు, సొసైటీలకు సూచనలు..:** ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన ఈ విధానంపై ప్రాథమిక సహకార సంఘాలు (పీఏసీఎస్), డీసీఎంఎస్ (డీసీఎంఎస్)లు, ఏఆర్ఎస్కే లు మరియు ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రైతులు యాప్‌లో బుక్ చేసుకున్న వివరాల ఆధారంగా ఎరువుల కేటాయింపులు జరుగుతాయని స్పష్టం చేశారు.

**-అధికారుల సమక్షంలో సమీక్ష..:** ఈ కార్యక్రమంలో మహదేవపూర్ డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు పూర్ణిమ, గద్దం అనూష, శ్రీజ, వ్యవసాయ విస్తరణాధికారులు మరియు డీలర్లు పాల్గొన్నారు. రైతులకు ఈ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే తమ క్లస్టర్ పరిధిలోని ఏఈఓలను లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని వ్యవసాయ శాఖ సూచించింది.

# ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు 30 మంది సూక్ష్మ పరిశీలకులు

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షి ంచేందుకు 27 లోకేషన్లలో 30 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సూక్ష్మ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొనేలా సూక్ష్మ పరిశీలకులు కీలక పాత్ర పోషించనున్నారని ఆమె పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం ఎన్నికల నియమావళికి అనుగుణంగా జరుగుతున్నదీ లేదీ పరిశీలించి, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకునే బాధ్యత వీరిపై ఉంటుందని వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

## రసాయన రహిత వ్యవసాయం పశుపోషణ పై రైతులకు శిక్షతెలంగాణ గోశాలల సేవాసమితి

**ఫిబ్రవరి 07, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: శనివారం హనుమకొండలోని చింతగట్టు లో ఉన్న మహర్షి గోశాల ఛారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో మహర్షి గోశాల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సర్జన రమేష్ , శివకేశవ గోశాల సేవా సమితి అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ల ఆధ్వర్యంలో తెలంగాణ గోశాలల సేవాసమితి వారితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైతులు మరియు గోపోషకులతోపాటు పక్క జిల్లాల వారిని కూడా కలుపుకొని రసాయన రహిత ఐదంచల వ్యవసాయం మరియు పశుపోషణ అనే అంశాలపై ఒకరోజు సమావేశం, మరియు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్యే వర్ధన్నపేట, విశిష్ట అతిథిగా, స్నేహ శబరిష్, ఐఏఎస్ జిల్లా కలెక్టర్ హనుమకొండ, విశిష్ట అతిథులుగా చైతన్య రవి ఏజిఎం నాబార్డ్ హనుమకొండ, బి రవీందర్ సింగ్ జిల్లా వ్యవసాయ అధికారి హనుమకొండ, డాక్టర్ రాధా కిషన్ జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖలు హన్మకొండ, ఆర్. శ్రీనివాసరావు జిల్లా హార్టికల్చర్ మరియు సెరికల్చర్ విభాగం అధికారి వరంగల్ జిల్లా లు విచ్చేశారు. ఈ



సమావేశంలో ముఖ్య అతిథిగా జర్మనీ స్వచ్ఛంద సంస్థ "సంక్రాంతి ఈ వి" యొక్క అధ్యక్షురాలు ఎం ఎస్ మోనిక రేటరింగ్ లు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా వి.జయరామ్ ప్రచారకర్త ఐదంచల వ్యవసాయ పద్ధతి నిపుణులు శిక్షణ ఇచ్చారు. రైతులు మరియు గోపోషకులు తమ తమ అనుభవాలను పంచుకొని, సలహాలను ఇచ్చారు. వివిధ ప్రభుత్వ అధికారులు పశువుల కొరకు మరియు వ్యవసాయదారుల కొరకు ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలను వివరించారు.

## సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలి

**ప్రభాతవార్త సుబేదారి:**

హనుమకొండ జిల్లాస్థాయి సీఎం కప్ 2025 పోటీలు ఈనెల 9,10 తేదీల్లో జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని, ఈ పోటీలను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. శనివారం హనుమకొండ జె ఎన్ ఎస్ స్టేడియంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 9 10 తేదీల్లో జరిగే హనుమకొండ జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల విజయవంతం కోసం ఈ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9వ తేదీన అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, యోగ, క్యారం, చెస్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, నెట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టైక్వాండో, ట్రయ్ తలాన్ క్రీడాంశంలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే 10వ తేదీన ఫుట్ బాల్, కరాటే, బేస్ బాల్, బాక్సింగ్, సైక్లింగ్, జూడో, కిక్ బాక్సింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, వుషు, జిమ్నాస్టిక్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్కేటింగ్, బ్యాడ్మింటన్, సాఫ్ట్ బాల్, పారా గేమ్స్ లో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అందరి సమక్షంలో 16 మండలాలు వాలీబాల్, ఖో ఖో కబడ్డీ క్రీడాంశంలో డ్రాలు తీశారు.అలాగే ఆర్చరీ, ఆత్య పత్యా, బిలియర్డ్ అండ్ స్నూకర్, కానోయింగ్



అండ్ కాయాకింగ్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, మాల్కంబ్, పికిల్ బాల్, రోయింగ్, సెయిలింగ్, సెపక్ తక్రా, షూటింగ్, స్క్వాష్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశంలో సెలక్షన్స్ మాత్రమే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గేమ్ కు కమిటీ వేశామని, వీరు బాధ్యతగా తీసుకొని పోటీల విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, సపక్ తాక్ర అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి తాబేటి రాజేందర్, అత్య పత్యా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామ్ రెడ్డి, పీడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ ప్రశాంత్, వివిధ సంఘాల ప్రతినిధులు, పీడీ, పీఈటీలు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.




## చైర్మన్ పదవి కైవసానికి పార్టీల పాగా

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాల పురపాలక చైర్మన్ గిరిని కైవసం చేసుకోవడానికి ప్రధాన పార్టీలు పాగా వేసినట్లు ప్రచారం జరుగుతున్నది. అదే తరహాలో ముమ్మరంగా ప్రచారం కొనసాగుతోంది. తెల్లవారకముందే ఆయా పార్టీల అభ్యర్థులు నిద్రలేచి అనుచర గణాన్ని, కార్యకర్తలను సమీకరించుకొని ఇంటింటి ప్రచారానికి కదులుతున్నారు. మూడు ప్రధాన పార్టీల్లో ఏ పార్టీకి ఆ పార్టీ మెజార్టీ కౌన్సిలర్ స్థానాలు గెలుచుకునేందుకు అమలైన విధంగా మసులుకోవడానికి సన్నద్ధులై ఉన్నాయి. ఉపసంహారణల అనంతరం బరిలో మిగిలిన పార్టీ అభ్యర్థులతో పాటు ఇతరులు సైతం మొదటి రోజు నెమ్మదిగా ప్రారంభమైన ప్రచార సరళి రోజు రోజుకు ఉధృతం అవుతుండడంతో పోటీ తీవ్రతను సాక్షాత్కరింపజేస్తోంది. ఈ నెల 11న జరిగే ఎన్నికలకు ముందు రోజు వరకు ఓటర్లను పూర్తిగా తమ వైపు తిప్పుకునేందుకు పక్కా పథకాలు రూపొందించుకున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే కొందరికి చుక్క ముక్క అందిస్తూ తమ వీధిలోని వారిని తమ పార్టీకి ఓటు వేసేలా నచ్చచెప్పాలని అనునయిస్తున్నట్లు సమాచారం. తెరమీదికి రానంత గుట్టుగా అంతర్గతంగా రహస్య మంతనాలు కొనసాగుతున్నట్లు సమాచారం. గతంలో దక్కించుకున్న చైర్మన్ పదవిని తిరిగి సాధించుకోవాలని బిఆర్ఎస్ శాయశక్తుల కృషి చేస్తున్నది. ఎన్నిక ఎన్నికకు జరిగిన ఓటింగ్ లో తమ పార్టీకి ఓటర్ల శాతం పెరుగుతుందని భావించి మోది పాలన తీరును వివరిస్తూ ఓటర్లను ఆకర్షించడానికి పాచికలు పారిస్తోంది. ప్రచారం మొదలు నుంచే ప్రధాన పార్టీలు ప్రచార వాహనాలు ప్రచారంలో రంగం దించడం గమనార్హం. ఓటర్ల నాడి మాత్రం వన్ సైడా? లేదా బ్యాడ్ టైమ్ నా! అన్న విధంగా కనిపిస్తోంది.

## ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన.



**శాయంపేట,ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త)**

శాయంపేట మండల కేంద్రంలోని అరుణ మెడికల్ స్టోర్ ఆధ్వర్యంలో మల్లికార్జున లేజర్ ఐ హాస్పిటల్ వారు శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 250 మందికి కంటి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఇందులో 15 మంది కంటి ఆపరేషన్ లు చేయించుకోవాలని రిఫర్ చేశారు. ఈ సందర్భంగా డాక్టరు మల్లికార్జున్ మాట్లాడుతూ.. అరుణ మెడికల్ స్టోర్ నిర్వాహకుల చొరవతో శిబిరం నిర్వహించామని, పేదలకు ఆరోగ్య శ్రీ పథకంలో వర్తించే ఆపరేషన్ లను ఆసుపత్రిలో చేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది.

## రైల్వే ప్రైవేటీకరణ ఆపాలి




**కాజీపేట్ ఫిబ్రవరి07(ప్రభాత వార్త)**

సిఐటియు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ప్రభుత్వ రైల్వే రంగాన్ని రక్షి ంచుకునేందుకు పోరాటం ఉధృతం చేస్తాం.రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని, రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రకల్పించాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని, డిమాండ్ చేస్తూ కాజీపేట రైల్వే స్టేషన్ ముందు నిరసన ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల.రమేష్ ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో రైల్వేలను ప్రైవేటీకరణ చేస్తున్నారు. ప్రైవేట్ రైలు కేవలం ఆదాని, అంబానీల, లాంటి కార్పొరేట్ల కోసమే,వారి లాభాల కోసమే తీసుకొస్తుంది. ఇప్పటికే అనేక రైల్వే స్టేషన్లను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించిందన్నారు. దీనివల్ల రైల్వే ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తున్నది, కాజీపేట రైల్వే స్టేషన్లలో పార్కింగ్ ఫీజులు విపరీతంగా పెంచేసిప్రయాణికులను,దోచుకుంటున్నారు. నాసిరకపు క్యాంటీన్లు ఆకాశాన్ని అంటే ధరల్లో ఆహార పదార్థాలను అమ్ముతూ ప్రయాణికులను,దోసుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాజీపేట మండల కన్వీనర్ కారు.ఉపేందర్ మండల నాయకులు రొంటాల.కోటి, కొట్టే.మల్లయ్య, రామంచ సారంగపాణి, ఓరుగంటి.సాంబయ్య, సంటి రవి, జంపాల.రమేష్, మేకల.లలేందేర్, తిప్పారపు.ఏసోబు, ఆంటోనీ, కే.రామస్వామి,మునినాథ్ ,గడ్డం.రామన్న, ఎండి.నసీరుద్దీన్, సింగారపు.యాదగిరి, రమేష్, సాగర్,మరియా, సరోజ, రాజేశ్వరి, లలిత, రామా,వెంకటస్వామి,మరియా, కొమురక్క,రాజయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 7 (ప్రభాత వార్త)**



సీఎం కప్ నియోజకవర్గస్థాయి టోర్నమెంట్ కి ఎంపికైన భీమదేవరపల్లి కబడ్డీ జట్టుకి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి గౌడ్ టీ షర్ట్స్ పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో జరిగే కబడ్డీ టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కప్ గెలవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రవీందర్ ,కరుణాకర్, కుమార్ స్వామి , హరీష్, ఉదయ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ మొబైల్ యాప్ ప్రారంభం

**జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: జిల్లాలో రైతులకు యూరియా సరఫరాను పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు యూరియా బుకింగ్ మొబైల్ యాప్‌ను రేపటి నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు జిల్లా వ్యవసాయ రమణారెడ్డి అధికారి తెలిపారు.ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి సులభంగా లాగిన్ అయి, జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్‌ను రియల్‌టైమ్‌లో తనిఖీ చేయవచ్చు.యూరియా బుకింగ్‌కు పట్టాభూమి యజమానులు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులు, నాన్‌పట్టా రైతులు, కౌలుదారులు మాత్రమే అర్హులు. రైతుల గుర్తింపును ధృవీకరించేందుకు పట్టా పాస్‌బుక్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వన్‌టైమ్ పాస్‌వర్డ్ పంపబడుతుంది

## భూమివివాదంతోహత్యాయత్నం నిందితుడి అరెస్ట్

**ఆత్మకూర్ : ప్రభాత భర్త ఫిబ్రవరి 7**

భూమి విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో సవతి తల్లిపై అత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు ఆత్మకూర్ సీఐ సంతోష్ తెలిపారు. ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన సంగే రాజీవ్, తన పినతల్లి సంగే ఈశ్వర !! శారద వద్ద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చిన భూమిలో తనకు వాటా ఇవ్వాలని కొంతకాలంగా వేధింపులకు గురి చేసినట్లు తెలిపారు.భూమి ఇవ్వడాన్ని నిరాకరించడంతో గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈశ్వర ఇంట్లోకి వెళ్లి, మంచం నారతో ఆమె మెడకు బిగించి అత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలవల్ల ఆమె కిందపడిపోవడంతో చనిపోయిందని భావించిన నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని సీఐ వివరించారు.చుట్టుపక్కల వారు గమనించి ఈశ్వరను ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. బాధితురాలి భర్త మొగిలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

# ములుగు మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేస్తాం

**కాకులమర్రి లక్ష్మణ్ బాబు,**
**బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా కేంద్రంలో మున్సి పాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ములుగు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయటం ఖాయమని ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు అన్నారు. ములుగు జిల్లా ఇచ్చింది కేసీఆర్ ములుగు జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచింది బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా ఇచ్చిన తర్వాత జిల్లా కలెక్టరేట్ ములుగు పోలీస్ సూపరెంటెంట్ కార్యాలయాన్ని ప్రభుత్వ ఆస్పటల్ ను మెరుగైన వైద్యం అందించడంలో కెసిఆర్ ప్రభుత్వం ఎంతో చేసిందని ములుగు అభివృద్ధి చెందడం కోసం గిరిజనుల కోసం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసింది కూడా కేసీఆర్ ప్రభుత్వమే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు జిల్లా కేంద్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జిల్లాకు కేసిఆర్ అందించారన్నారు. ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమేనని రాబోయే రెండున్నర సంవత్సరంలో మళ్లీ కేసిఆర్ ముఖ్యమంత్రి అవ్వటం ఖాయం అని ములుగు జిల్లాను మరింత అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత ఇక్కడ బిఆర్ఎస్ నాయకులు తీసుకుంటున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఇంటింటి ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారని తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వాన ములుగు మున్సిపాలిటీ



పై గులాబీ జెండా ఎగరవేస్తామని కాకులమర్రి లక్ష్మణ్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఇన్చార్జి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ములుగు మేధావులు ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి ములుగు జిల్లా ఇచ్చింది కేసీఆర్ ములుగు జిల్లాను ఏం చేసినా పొద్దు అనుకుంటే బిజెపి కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేసింది కేసీఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది అందుకే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి రాబోయే రెండు నెలలు మరింత అభివృద్ధి చేసుకుందాం అని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ ,మల్కా రమేష్, తాటి కృష్ణ ,ములుగు మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము రమేష్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు చేన్న విజయ్ కుమార్, కోగిల మహేష్, వేములపల్లి బిక్షపతి కౌన్సిలర్ అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# యాప్ తోనే యూరియా కొనుగోలు

**సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** యూరియా ఎరువుల బుకింగ్ ప్రక్రియ నేటి నుండి ప్రారంభమవుతుందని, ములుగు జిల్లా పరిధిలోని రైతులందరూ తప్పనిసరిగా గూగుల్ ప్లే స్టోర్ నుండి సంబంధిత నీనిళిగిలి,న్త్రిళి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, యాప్ ద్వారా మాత్రమే యూరియా ఎరువులను బుక్ చేసుకోవలసి ఉంటుందనీ తెలిపారు. రైతులు యాప్‌లో యూరియాను కావాల్సి న తేదిలో, తమకు సమీప డీలర్ దుకాణాల బుక్ చేసుకోవాలి. పంట ప్రకారం , ఎన్ని ఎకరాలలో చేసారూ అనే దాన్ని యూరియా ఎన్ని బస్తాలు యాప్ చూపించటం జరుగుతుంది , అలా బుక్ చేసుకుని ఎరువులను పొందవచ్చు. యాప్ డౌన్‌లోడ్ చేయడంలో గానీ, బుకింగ్ ప్రక్రియలో గానీ ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైనట్లయితే, సంబంధిత పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి సంప్రదించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఫోన్ నెంబర్లు ములుగు 8977751161 వెంకటాపూర్8977751162 మల్లంపల్లి8712499938 ఏటూరు నాగారం8977751142 గోవిందరావుపేట 8977751149 మంగపేట8977751151 కన్నాయిగూడెం 8977751150 తాడ్వాయి8977751152 వెంకటాపురము 8977751153 వాజేడు8977751152 సంప్రదించాలన్నారు. ములుగు జిల్లా రైతులందరూ యూరియా ఎరువుల బుకింగ్‌ను సమయానికి పూర్తిచేసుకోవలసిందిగా తెలిపారు.

# నిజాలను నిర్భయంగా రాయడంలో “వార్త“ ముందంజ

**బాదం ప్రవీణ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్**
**ములుగు జిల్లా అధ్యక్షులు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జాతీయ తెలుగు దినపత్రిక ˇవార్త నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తుందని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. శనివారం వారి కార్యాలయంలో వార్త నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్త పత్రిక ప్రజాక్షేత్రంలో సమస్యల పరిష్కారానికి ముందుండి పని చేస్తోందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారధిగా నిలిచి సామాన్యుల గొంతుకగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు సమస్యలను ప్రాధాన్యంగా ప్రస్తావిస్తూ, మొక్కజొన్న రైతులకు న్యాయం జరిగేలా చర్చను ముందుకు తీసుకెళ్లిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు సమతుల్యంగా ప్రాధాన్యం ఇస్తూ బాధ్యతాయుత జర్నలిజానికి నిదర్శ నంగా వార్త పత్రిక నిలుస్తోందన్నారు. నిజాయితీగా వార్తలను అందించడం వల్లే పాఠకుల్లో ప్రత్యేక ఆదరణ పొందిందని తెలిపారు. మీడియా ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తుందని, నిర్మాణాత్మక విమర్శల ద్వారా వ్యవస్థలను మెరుగుపరచే శక్తి పత్రికలకు ఉందన్నారు. భవిష్యత్తులో కూడా వార్త ఇదే ధోరణిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

# బిజెపితోనే అబివృద్ధి

**ములుగు ప్రభాతవార్త:**

ములుగు పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 03,14,16,20 వార్డులలో కొత్త సురేందర్, సూర్యదేవర విశ్వనాథ్, గాదం కుమార్, యాసం లక్ష్మీ భవానీ రాజుకుమార్ లకు మద్దతుగా బీజేపీ మాజీ ఎమ్మెల్యే రాజేశ్వరరావు, మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ లతో పాటు స్థానిక కౌన్సిలర్ అభ్యర్థులు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ములుగు పట్టణాన్ని అభివృద్ధిలో ముందంజ లో ఉండాలి అంటే బీజేపీ రావాలని, కాంగ్రెస్ పాలనతో ములుగు పట్టణ అభివృద్ధి ఆగిపోయిందని, బీజేపీ పాలనలో రోడ్లు, నీటి సరఫరా, వీధుల పారిశుద్ధం, ముఖ్యంగా కోతుల సమస్యను పరిష్కరిస్తానని వృద్ధాప్య పెన్షన్లు, ఆసరా పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, పేదవారికి అంత్యోదయ యోజన పథకం, ఒంటరి మహిళల పథకం, వితంతు పథకం అన్ని ప్రభుత్వం పథకాలు అందించడానికి కృషి చేస్తానన్నారు. బీజేపీ తోనే పట్టణం మార్పు చెందుతుందని కేంద్రంలోని మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి అన్ని పథకాలు అందేలా కృషి చేస్తామని అభ్యర్థులు స్పష్టం చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించినట్లయితే మీకు అన్నివేళలా అండగా ఉంటానని కోరారు



## ములుగు వార్త

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**జనవరి 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలని సూచన.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్స రానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియను న్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ [illegible] ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** 2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు2026 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మున్సిపాలిటీకి 1వ సాధారణ ఎన్నికలలో మొత్తం 20 కౌన్సిల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నంబర్ 18004257109 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకి ఏర్పాట్లు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జనరల్ అబ్జర్వర్ ఈ. గంగాధర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టగా, అదనపు కలెక్టర్, జనరల్ అబ్జర్వర్‌లు దానిని నిశితంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తూ టి-పోల్ పోర్టల్ ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు 24 మంది, ఏపిఓలు 24, ఓపిఓలు 72 మందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు సంబంధించి 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఈడీఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జి. ఓ నెం 3 ని పునరుద్దరించాలి, ఏజెన్సీ డి ఎస్ సి ప్రకటించాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి.

గొంది రాజేష్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఏజెన్సీ స్పెషల్ డి ఎస్ సి ని ప్రకటించాలని దానికి అడ్డుగా ఉన్న జి ఓ నెం3 ని రివైవ్ చేయాలనీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ అన్నారు. పస్రాలో దుగ్గి చిరంజీవి అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్ల ఆబ్సెంటిజం తగ్గించి ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, గిరిజన విద్యా స్థాయిని పెంచడమే పరమావదిగా ఏర్పడిన జి ఓ నెం. 3 ని రద్దు చేసి బిజెపి ప్రభుత్వం ఆదివాసీ యువత అభివృద్ధికి అడ్డుకట్ట వేసిందని ఆదివాసీ నిరుద్యోగులకు ఇదొక శాపమని అన్నారు. అలాగే బి ఆర్ ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా జి ఓ నెం3 ని రివైవ్ చేసేలా ప్రయత్నించలేదని ఈ సందర్బంగా ఆయన విమర్శించారు. 2012 తరువాత ఏజెన్సీ డి ఎస్ సి అనే మాటనే ప్రభుత్వాలు మరివడం ఆదివాసీ గిరిజనుల పట్ల కపట ప్రేమ కు నిదర్శనం అని అన్నారు. ఐటీడీఏ లు కూడా స్వతంత్రం పని విధానాన్ని మరిచి ప్రజా ప్రతినిధుల అడుగుజాడల్లో నడవడం అవివేకమని ఇదే ఆదివాసీ యువత ఎదుగుదలకు ఆటంకమని ఆయన అన్నారు. ఇకనైనా ఐటీడీఏ పాలక మండలి ఏజెన్సీ డి ఎస్ సి పట్ల చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ రంగంలోనైనా ఆదివాసులకు ఇతరులకు వ్యత్యాసంలో చాలా తేడా ఉంటుందని ఆ వ్యత్యాసాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరువ కూడదని అన్నారు. ఏ కారణం తో జి ఓ నెం3 రద్దు చేశారో అది అసంబంధ్ధమైనదని జి ఓ నెం3 ని తిరిగి పొందడానికి ఆదివాసిలు పూర్తిగా అర్హులని ఈ అంశాన్ని పాలకులు మరవడం సిగ్గుచేటని అన్నారు. ప్రస్తుత మంత్రిగా ఉన్న ములుగు ఎమ్మెల్యే సీతక్క దీనిపై దృష్టి కేంద్రకరించి జి ఓ నెం3 రివైవ్ చేయించడం కోసం ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా కేద్రం పై ఒత్తిడి చేసేలా కృషి చేయాలనీ ఈ సందర్బంగా ఆయన కోరారు. ఏజెన్సీ డి ఎస్ సి ప్రకటన వెలువడకుంటే వేలాది మంది నిరుద్యోగుల నినాదాలతో ఐ. టి.డి ఎ. దద్దరిల్లుతాయని ఏటూరునాగరం, భద్రాచలం, ఉట్నూర్ ఐటీడీఏ ల ముందు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జేజ్జరీ దామోదర్, జిల్లా సహాయ కార్యదర్శులు కుర్సం చిరంజీవి, అల్లెం అశోక్, కోరం చిరంజీవి, ఉపాధ్యక్షులు ఊకె ప్రభాకర్, తోలేం కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి ఆడబిడ్డ రాష్ట్ర మంత్రి అయితే జీర్ణించుకోలేని ప్రతిపక్ష అగ్రవర్ణ మాజీ మంత్రులు

గాజర్ల రాజు మాదిగ.



**మంగపేట ఫిబ్రవరి7, ప్రభాత వార్త.** అభివృద్ధిని చూసి మతి భ్రమించి ఓర్చుకో లేక పోతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతక్క పై అనుచిత వాక్యాలు చేస్తున్నారని వద్దతి మార్చు కోవాలని గాజర్ల రాజు హెచ్చరించారు. ఈ సందర్బంగా ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గాజర్ల రాజు మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ములుగు నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన నాటి నుండి నేటి వరకు ధనసరి అనసూయ సీతక్క ములుగు నియోజకవర్గ ప్రజల కోసం తాను త్యాగాలతో అభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పుడు ఉండబడిన తెలంగాణ రాష్టంలో కూడా అధికారంలో లేక పోయినా గాని ఎమ్మెల్యే స్థాయిలో ఉండి ములుగు నియోజకవర్గంలో పేద వర్గాల ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి పనులకు గాని కరోనా టైములో పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు అందించిన తెలంగాణ గ్రామీణ అభివృద్ధి శాఖ రాష్ట్ర మంత్రి సీతక్కను ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్ పార్టీ సీతక్కను అవమానకరంగా మాట్లాడడం తగదని గాజర్ల రాజు అన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవమనైన సమ్మక్క సారలమ్మ జాతర కోసం వెయ్యి సంవత్సరాలు చెప్పుకునే విధంగా అభివృద్ధి పనులు చేపడితే ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి చేయలేదు అని అనడం సవాబు కాదని కూడా వారు అన్నారు ఆదివాసీల జాతరకు అన్ని హంగామాలు చేస్తే ఓర్చుకోలేకపోతున్న ప్రతిపక్ష పార్టీలు 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి పల్లె గ్రామాలను కూడా అభివృద్ధి చేయలేక పోయిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వం కదా మేడారం జాతరకు పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ జాతరకు సంబంధించిన దారులకు గాని అన్ని ఏర్పాట్లు చేస్తే రాష్ట్ర మంత్రిపై అభివృద్ధి లేదని మాట్లాడడం సబాబు కాదని ఎస్సీ సెల్ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి గాజర్ల రాజు అన్నారు. ములుగు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలములో ప్రతి వీధులలో సైడ్ కాలువలు గాని సిసి రోడ్లు గాని సీతక్క ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుంటే ఓర్చుకోలేని తత్వముతో ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయని వారు అన్నారు. అభివృద్ధికి ఆటంకాలుగా కలిగిస్తే ప్రతిపక్ష పార్టీల ను ప్రజలు సహించరాని వారు అన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజల కోసం అభివృద్ధి కోసం పాటుపడుతున్న రాష్ట్ర మంత్రి సీతక్క పై ప్రతిపక్ష పార్టీలు అబద్ధపు మాటలు అబద్ధపు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని వారు అన్నారు. ములుగు అభివృద్ధి కోసం ములుగు లో ఉన్న జనాభాను చూసి అభివృద్ధి చెందాలని ఈ రోజున మున్సిపాలిటీ ప్రకటన చేసిన సీతక్కను అభివృద్ధి చేయడం లేదని అనడం ఎంతవరకు సబబు అని కూడా వారు అన్నారు.

# కబడ్డీ టోర్నమెంట్ కి 20వేలు మొదటి బహుమతి అందించిన సూర్య.

**మంగపేట ఫిబ్రవరి7, ప్రభాత వార్త.** మంగపేట మండలంలోని గంపోనిగూడెం యువత రెండు జిల్లాల కబడ్డి టోర్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క కుమారుడు కుంజ సూర్య రామ్ ని ఆహ్వానించారు. కొన్ని అనివార్య కారణాల చేత సూర్య హాజరు కాలేక స్థానిక కాంగ్రెస్ నాయకుల చేత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గొండిగూడెం గ్రామానికి మొదటి బహుమతుల ప్రధానం చేశారు. ద్వితీయ బహుమతి రూపాయలు పదివేలు మసిరెడ్డి వెంకట రెడ్డి, తాడ్వాయి మండలంకి, గంపొనిగుడెం కి త్రుతీయ బహుమతి మండవ రామకృష్ణ, ఐదు వెల రూపాయలు అందించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజం అని ప్రతి యువకుడు ఆటల్లో రానించాలని ఈ తెలంగాణ ప్రజా ప్రభుత్వం యువకులకు క్రీడాకారులకు అత్యున్నత స్థానం కల్పించి వివిధ రంగాల్లో అవకాశలు కల్పిస్తున్నారని అన్నారు యువకులకు ఎప్పుడు ఎక్కడ ఏ అవకాశం అవసరం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మమ్మల్ని సంప్రదించగలరని అన్నారు అన్ని వేళలా ముందుంటామని అన్నారు. కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలను పెంచుకోవచ్చు

ఎంపీడీవో రాజు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మొక్కలు పెంచుకునే రైతులకు మూడు సంవత్సరాల పాటు సంరక్షించుకునేందుకు కావలసిన భరోసాను ఉపాధి హామీ పథకం అందిస్తుందని ఎంపీడీవో మాలోత్ రాజు అన్నారు. మండలం లోని రామానుజాపూర్ గ్రామంలో రైతు బైరెడ్డి భగవాన్ రెడ్డి హార్టికల్చర్ ద్వారా తీసుకున్న మొక్కలను పెంచుతుండగా శనివారం ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సొంత పొలాల్లో మామిడి, జామ, నిమ్మ, సపోట వంటి పండ్ల తోటలను నాటుకోవడానికి వాటిని 23 ఏళ్ల పాటు సంరక్షించుకోవడానికి ఉపాధి హామీ పథకం ద్వారా వేతనం అందిస్తుందన్నారు. ఆసక్తిగల రైతులు మొక్కలను ఉపాధిహామీ పథకం నుండి ఎస్టిమేషన్ వేసుకొని సాంక్షన్ చేసుకొని పెంచుకోవాలన్నారు. అలాగే నర్సాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలన చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా అందుతున్న పథకాలను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మామిడి మొక్కలు పెంచుతున్న రైతును అభినందించారు. కార్యక్రమంలో ఏపీవో మాలోత్ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, రైతులు పాల్గొన్నారు.




# ఓటర్ల జాబితా.. తప్పుడు తడక

పేర్లు వేరు....ముకచిత్రం ఒక్కటే!



**ములుగు ప్రభాత వార్త:** ఎన్నికల్లో ప్రతి ఓటు ఎంతో కీలకమైందే. ఒక్క ఓటు తేడాతో వార్డు సభ్యుల గెలుపోటములు తలకిందులయిన సంఘ టనలున్నాయి. అయితే ప్రస్తుత కౌన్సిలర్ ఎన్నికల ఓటర్ జాబితాలో తప్పులు దొర్లాయి. జిల్లా కేంద్రంలో ఒక వార్డు ఓటర్ల జాబితాల్లో విచిత్రం చోటు చేసుకుంది, వ్యక్తి చనిపోయి ఏడాది దాటిన ఓటర్ జాబితాలో పేరు మారలేదు కానీ ముకచిత్రం మారిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే రామంచ రాజుకుమార్ అనే వ్యక్తి గడిచిన 2024 సం లోనే చనిపోయాడు, కానీ ఓటర్ లిస్ట్ లో మాత్రం పేరు ఉండగా ఫోటో మాత్రం చనిపోయిన వ్యక్తి తనయుడు రామంచ నాగేంద్రది ఉంది. ఇది ఇలా ఉండగా ఇద్దరి వయస్సు ఏదావిధంగా ఉండగా ఓటర్ ఐడి కార్డు నంబర్ మాత్రం వేరువేరుగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు తప్పులను సవరించాలని పలువురు రాజకీయ నాయకులు కోరుతున్నారు.

# కౌన్సిలర్ పోటీలో కాంగ్రెస్‌దే హవా

ఇది కేవలం ఓటు కాదు మన భవిష్యత్తు

**ములుగు ప్రభాతవార్త:** మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల సందర్భంగా మూడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాసం వసంత రవికుమార్ ల ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ తిలకం దిద్దుతూ, హస్తం గుర్తుపై ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పేదరిక సమస్యలు, నీటి సరఫరా, వీధి పారిశుధ్యత ముఖ్యంగా కోతుల బెడతాను అదికడుతానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చాక మన ములుగు జిల్లా అన్నీ విధాలుగా అబివృద్ధికి ముందంజలో ఉందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి నీరుపెద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు.

# రామప్పలో 13 దేశాల విదేశీ అధికారులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శనివారం హైదరాబాదులోని ఎం సి హెచ్ ఆర్ డి లో ప్రొఫెసర్, కోర్స్ డైరెక్టర్ డాక్టర్ రావులపాటి మాధవి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 13 దేశాలకు చెందిన అధికారులు రామప్ప దేవాలయంను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువు ను సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎం సి హెచ్ ఆర్ డి, విసిట్ కోఆర్డినేటర్ నంద కిషోర్, రవి, గౌతమ్, సి ఐ సురేష్, ఎస్సై చల్ల రాజు, టూరిస్ట్ పోలీస్ శ్రీకాంత్, టూరిజం, దేవాదాయ, పురావస్తు, శాఖల సిబ్బంది ఉన్నారు.






# మీకు సేవకునిగా నేనుంటా

**-17వ వార్డులో కలియతిరిగిన కౌన్సిలర్ అభ్యర్థి బాలుచౌహాన్**

**-భారీ సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు**



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి7,ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మూడు బాలుచౌహాన్ సిపిఎం నాయకులతో కలసి స్థానిక శిఖార్ ఖానగడ్డతో పాటు 17వ వార్డులో గడపగడపకు ప్రచారం నిర్వహించి ఓటర్లను స్వయంగా కలసి తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మీకు సేవకునిగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆ పథకాలే తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తనను వార్డు కౌన్సిలర్గా గెలిపిస్తే మున్సిపాలిటీ పీఠం దక్కే అవకాశం ఉందని తద్వారా వార్డులో అధిక అభివృద్ధి పనులు చేయవచ్చని తెలిపారు. ఏ గడపకు వెళ్లినా హస్తం గుర్తుకే ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిని గాలికి ఒదిలేసి తమ స్వంత ప్రయోజనాల కోసం పనిచేశారని, కబ్జాలు చేయడమే



వారి విధిగా వ్యవహరించారని కాంగ్రెస్ పార్టీలో అలాంటి అక్రమాలకు తావులేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి చేయని పార్టీ అని బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీలో పెద్దపీట వేస్తారని నమ్మి గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అదే రీతిలో మున్సిపాలిటీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే నా గెలుపునకు నాంది

**-ఉన్నత చదువులు చదివి ప్రజా జీవితంలోకి..**

**-నీరాజనాలు పలుకుతున్న 34వ వార్డు ప్రజలు**

**-ప్రజాదరణ కలిగిన యువనాయకుడు**

**-సురేష్‌నాయుడు గెలుపు ఖాయం**



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 34వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నీరుటి సురేష్‌నాయుడు సిపియం మద్దతుతో విస్తృతంగా ప్రచారంలో పాల్గొనగా వార్డు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. శనివారం సిపియం పార్టీ మద్దతుతో ఇంటింటి ప్రచారం నిర్వహించి 34వ వార్డు కౌన్సిలర్ నీరుటి సురేష్ నాయుడి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలకు అతీతంగా సురేష్‌నాయుడు గెలుపు కోసం వార్డు ప్రజలు కృషిచేస్తున్నారని పట్టణ పార్టీ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య అన్నారు. ప్రజాధరణ కలిగిన సురేష్ నాయుడు ఉన్నత చదువులు చదివి ప్రజలకు సేవ చేయాలని ఉద్యోగ అవకాశాలు వచ్చినా వదులుకొని ప్రజలే నా దేవుళ్లు అని భావించి ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తున్నారని కొనియాడారు. సురేష్ నాయుడుకు ఎలాంటి పదవులు లేకున్నా వార్డులో ఎవరికి ఏ ఆపద వచ్చినా వార్డు ప్రజలకు సురేష్‌నాయుడు గుర్తుకు వస్తాడని తనకు సమాచారం అందగానే తక్షణమే సమస్య పరిష్కారం దిశగా కృషిచేస్తున్నాడని తెలిపారు. తన సొంత ఖర్చులతో వార్డులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి వార్డులో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించలేదని కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున సురేష్‌నాయుడుని గెలిపిస్తే వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తాడని తెలిపారు. గత ఎంపి, ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విశేషంగా కృషిచేశాడని అలాంటి వ్యక్తిని ఇప్పుడు మనం గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

**-ప్రభుత్వ పథకాలే నా గెలుపుకు నాంది:సురేష్ నాయుడు**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి గత ఎన్నిల్లో ఇచ్చిన హామిలన్నింటిని అమలు చేస్తూ వస్తుందని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే నా గెలుపుకు నాంది పలుకుతాయని సురేష్‌నాయుడు ధీమా వ్యక్తం చేశారు. తాను గెలిచిన తర్వాత 34వ వార్డులో అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషిచేస్తానని తెలిపారు. మీ కుంటుబ సభ్యుల్లో నేను ఒక్కడిగా ఉంటూ మీకు ఏ కష్టం వచ్చిన నాకు వచ్చిన కష్టంగా భావించి సమస్య పరిష్కారం దిశగా కృషిచేస్తానన్నారు. ప్రచారంలో భాగంగా ప్రేమ్‌చంద్ వ్యాస్‌ను తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి అరుణ్, రాజు కృష్ణ, ఎం.డి ఇమామ్‌పాషా, ఉదయ్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటన సందర్భంగా కొడవటంచ ఆలయం మరియు భూపాలపల్లి సభ ప్రాంగణం వద్ద మొత్తం 1100 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేయబడిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. బందోబస్తు పర్యవేక్షణలో భాగంగా 10 మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు, ఎస్ఐలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ భద్రతా చర్యలను సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. అదనంగా బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, రోప్ పార్టీ ప్రత్యేకంగా మోహరించబడినాయి.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయబడుతున్నాయి. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, విధించిన సూచనలు పాటించాలని కోరడమైనది.



# మెజార్టీ ఓటర్ల మద్దతు రాధక్కకే

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని 26వ వార్డు ఓటర్లు ఒరుగంటి రాధక్కకే తమ మద్దతు అంటూ వెన్నంటి ఉన్నారు. వార్డులో అభివృద్ధి రాధక్కతో సాధ్యపడుతుందని ధీమా వ్యక్తం చేస్తూ గెలిపిస్తామని ఓటర్లు ప్రతిజ్ఞ చేస్తున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 26వ వార్డు నుండి ఒరుగంటి రాధ ఐలయ్య బరిలో నిలిచి ప్రచారంలో ముందున్నారు. ఒరుగంటి రాధ ఐలయ్యలను 26వ వార్డు నుండి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం బలపరచగా గెలుపు కోసం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు కొరిమి రాజ్‌కుమార్, బందు సాయిలు, ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి, ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్‌టియుసి, ఏఐటియుసి, సీఐటియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 26వ వార్డులోని ఓటర్లను ఇప్పటికే ఒరుగంటి రాధ ఐలయ్యలు ఇంటింటికి వెళ్లి తమ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరటం జరుగుతున్నది.



# 9వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**-వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుధామోహన్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గత పదేండ్లు అభివృద్ధి కార్యక్రమాల అమలులో దూసుకపోయిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందుకూరి సుధామోహన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు కోరారు. శనివారం 9వ వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు కౌన్సిలర్గా తనను గెలిపిస్తే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు వార్డులో అర్హులైన వారికి క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానన్నారు. వార్డులో అనేక సమస్యలు పేరుకపోయాయని సమస్యల పరిష్కారం కోసం ఆహర్నిశలు కృషి చేసి మున్సిపాలిటిలో 9వ వార్డును అభివృద్ధిలో ముందువరుసలో ఉంచుతానని తెలిపారు. శ్రీరామ్ యువసేన సభ్యులు, టీసీ కాలనీ మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# అభివృద్ధి కోసం మీ ఓటు

**12 కి 12 మున్సిపాలిటీ వార్డులులు కైవసం**

**తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తా**

**100 పడకల ఆసుపత్రి కట్టడం ఖాయం**

**వరదన్నపేటలో సబ్ జైలు**

**త్వరలో సబ్ కోర్ట్ పనులు ప్రారంభం**

**అన్ని రంగాల అభివృద్ధికి కృషి**

**వరదన్నపేటలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్బంగా ఎమ్మెల్యే నాగరాజు**

హన్మకొండ బ్యూరో.ఫిబ్రవరి7.(ప్రభాత వార్త)



భవిష్యత్ అభివృద్ధి కోసం మీరు ఓటు వేసుకోవాలి అని వర్దన్నపేట శాసనసభ్యుడు నాగరాజు కోరారు.శనివారం వరదన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల వేల ప్రభాత వార్త కు ప్రత్యేక ఇంటర్వ్యూ లో మాట్లాడారు.

**తండాలను గ్రామ పంచాయతీగా మారుస్తా...**

ముఖ్యంగా వరదన్నపేట మున్సిపాలిటీ లో 4,5,6,వార్డులు తండా ప్రాంతం అని అక్కడ అభివృద్ధి సరిగ్గా జరగడం లేదని అన్నారు. మున్సిపాలిటీ ఫండ్స్ సక్రమంగా వినియోగం కావడం లేదని అయన అన్నారు. 4,5,6 వార్డులను రాబోయే రోజుల్లో గ్రామ పంచాయితీ లుగా మార్చుతం అని అన్నారు. గ్రామ పంచాయతీ ద్వారా నేరుగా నిధులు మంజీరు చేయించి తండల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు.తండాల్లో ఇన్నర్ రోడ్స్, సరైన విద్యా, తదితర అభివృద్ధి కార్యక్రమం లు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.

**100 పడకల ఆసుపత్రి కట్టడం ఖాయం**

వరదన్నపేట నియోజకవర్గం కేంద్రంలో లో 100 పడకల ఆసుపత్రి కట్టడం ఖాయం అన్నారు. ప్రజల్లో అపోహలు తొలగి పోయేలా ఎన్నికల అయిపోయిన పిదప ఆసుపత్రి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రత్యర్థులు ఎన్ని అపోహాలకు పన్నాగాలు వేసిన 100 పడకల ఆసుపత్రి వర్దన్నపేటలో కట్టడం ఆగదు అన్నారు.



**వరదన్నపేటలో సబ్ జైలు**

వరదన్నపేటకు సబ్ జైలు మంజీరు అయ్యింది అని తెలిపారు. సబ్ జైలు కు 10 ఎకరాల స్థలం కేటాయించి నట్లు తెలిపారు. దానికి సంబంధించిన భూమి పూజ చేసినట్లుతెలిపారు.సబ్ జైలు పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు, ఖైదీలకు అందుబాటులో వర్దన్నపేట సబ్ జైలు రానున్నట్లు తెలిపారు.

**ప్రాంతీయ కోర్టు మంజూరు**

వరదన్నపేట లో ప్రాంతీయ కోర్ట్ కార్యాలయం ప్రారంభం కానున్నట్లు నాగ రాజు తెలిపారు.వర్దన్నపేట లో కోర్టు ఉండడం అనేది ఇక్కడి ప్రాంత ప్రజలున్యాయం కోసం దూర ప్రాంతానికి పోవలసిన అవసం ఉండదు. త్వరిత గతంగా సమస్యల పరిస్కారం ఇక్కడే దొరు కుతుంది అన్నారు.రాబోయే రోజుల్లో అభివృద్ధి కోరుకునే వరదన్నపేట మున్సిపాలిటీ ప్రజలు ఆలోచన చేయాలి అన్నారు. అభివృద్ధికి కేరఫ్ కాంగ్రెస్ అని అన్నారు. వీలుంటే రాబోయే రోజుల్లో ఇల్లందా గ్రామాన్ని వరదన్నపేట మున్సిపాలిటీ లో కలిపి ఇల్లంద ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. త్వరలో వరదన్నపేట లో ఔటర్ రింగ్ రోడ్ కు ప్రణాళిక లు జరుగుతుంది అని అన్నారు.12/12 వార్డులు గెలుస్తున్నట్లు అయన జోష్యం చెప్పారు.కాంగ్రెస్ వెంట ఉంటే అభివృద్ధికి దగ్గర ఉంటారు అని అన్నారు.



## ఒక్క అవకాశం ఇవ్వండి

**వార్డు అభివృద్ధి చేసి చూపిస్తా**

**11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఈగ దామోదర్**

వర్ధన్నపేట ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈగ దామోదర్ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలను ఉద్దేశించి పలు వాగ్దానాలు చేశారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు సహకారంతో వర్ధన్నపేట పట్టణాన్ని సుమారు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చారు. నాయకుల తో కలిసి 11 వార్డును మరింత అభివృద్ధి చెపిస్తానని అన్నారు. వార్డులో ప్రధాన సమస్యలైన డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తాను తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్ల,కళ్యాణ లక్ష్మి ్ర, సీఎం రిలీఫ్ ఫండ్ మొదలైనవి దళారుల ప్రమేయం లేకుండా, అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా పనిచేస్తానని అన్నారు. మహిళ లకు, యువకులకు తన వంతు సహకారం అందిస్తానని, నిరుపేదలకు అండగా ఉంటానని, ఉద్యోగ అవకాశాలను కల్పించే విధానంగా నాకున్న పరిచాయలతో ప్రయత్నాలు చేస్తానని తెలిపారు రాజకీయంగా అనుభవం లేకున్నా నిత్యం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తిగా గుర్తింపు ఉందని తెలిపారు. 11 వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు, కృషి చేస్తానని ఇతరులు ప్రజలకోసం ఎం చేశారో మీకు తెలుసని నాలాంటి సేవ గుణం కల్గిన వ్యక్తులకు అవకాశం ఇస్తే 11 వార్డు ను అభివృద్ధి చేసి చూపిస్తానని విజ్ఞప్తి చేశారు.

## స్వతంత్ర అభ్యర్థి చక్రపాణి కి సర్వత్ర మద్దతు

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కార్మిక నేత గడిపే చక్రపాణి కి రోజురోజుకు సర్వత్ర మద్దతు పెరుగుతున్నది. భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జిగా, సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్న గడిపే చక్రపాణి 28వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి ఇప్పటికే ఇంటింటి ప్రచారం ముమ్మరంగా తన అనుచరులతో కలిసి చేపట్టారు. శనివారం ఐ ఎన్ టి యు సి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్, ఎమ్మార్పీఎస్, మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై 28వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బ్రాంచి నాయకులు షేక్ హుస్సేన్, కొలిపాక నర్సింగరావు, కేటీకే 6వ గని ఫిట్ సెక్రెటరీ చిరుత లక్ష్మీ ్మనారాయణ, ఐఎన్టీయూసీ నాయకులు చేరాలు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కేంద్ర కమిటీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, భూపాలపల్లి ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్ జనగం రాయమల్లు, మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు మేకల సమ్మయ్య, బత్తుల హరినాథ్, మొండయ్య, రవీందర్ రెడ్డి, సమ్మయ్య, దుర్గరాజు , ఎంఆర్పీఎస్ నాయకులు కుమారస్వామి, శంకర్ తదితరులు గడిపే చక్రపాణి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దీంతో కార్మిక కాలనీలో గడిపే చక్రపాణి కి మద్దతు పెరిగింది. కార్మిక కుటుంబాలు సైతం గడిపే చక్రపాణి కి ఓటు వేసి గెలిపించుటకు ముందుకు వస్తున్నారు.

# తిరుపతికి జై కొడుతున్న కాలనీ వాసులు

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

ఏ నోట విన్నా గ్యాదంగి తిరుపతికి ఓటు వేస్తామని కాలనీ వాసులు పక్కాగా హామీ ఇస్తున్నారు. గ్యాదంగి తిరుపతి గెలుపుతో మా కాలనీ అభివృద్ధి జరుగుతుందని ధీమా వ్యక్తం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇవ్వటం జరుగుతున్నది. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డులో బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న గ్యాదంగి తిరుపతికి జై కొడుతున్నారు. కాలనీలోని రోడ్లు, సైడు కాల్వలు, నీటి సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామని గ్యాదంగి తిరుపతి హామీ ఇస్తున్నారు.






అదే విధంగా భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హయాంలో మున్సిపాలిటిని గణనీయంగా అభివృద్ధి చేయటం జరిగిందని వివరిస్తూ మరో సారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయటం జరుగుతుందని వెల్లడించారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరపున బరిలో నిలిచిన గ్యాదంగి తిరుపతి వార్డులో ఇంటింటి ప్రచారం చేసి ముందున్నాడు. గెలిపిస్తే కాలనీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తామని ఓటరు మహాశయులను కోరటం జరుగుతున్నది. ఇప్పటికే భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో పాటు కాలనీకి చెందిన పలువురు పెద్దలతో కలసి తిరుపతి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయనకు వార్డు ఓటర్ల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తున్నది. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే కాలనీకి అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవుటకు కృషి చేయటం జరుగుతుందని హామీ ఇవ్వటం జరుగుతున్నది. కాలనీకి సేవకునిగా పనిచేయుటకు అవకాశం కల్పించాలని గ్యాదంగి తిరుపతి కోరుచున్నారు.

# ఎన్నికల నిర్వహణపై అధికారులకు మార్గనిర్దేశం

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : జిల్లాలో రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు గాను పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలపై ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ,ఏపీఓ లకు శనివారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ట్రైనింగ్ నోడల్ అధికారిణి మాధురి షా పాల్గొని అధికారులకు విపులమైన మార్గనిర్దేశం చేశారు. పోలింగ్ ప్రక్రియలో పాటించవలసిన నియమాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్లకు



కల్పించాల్సిన మౌళిక సదుపాయాలు, శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. పోలింగ్ సమయంలో ఎదురయ్యే సాధారణ సమస్యలు, వాటి పరిష్కార విధానాలపై కూడా అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియలో వార్డువారీగా క్రమబద్ధంగా కౌంటింగ్ నిర్వహణ, ప్రారంభ, తుదికౌంటింగ్ విధానం, సందేహాస్పద బ్యాలెట్ పేపర్ల పరిశీలన, రీకౌంటింగ్‌కు సంబంధించిన నిబంధనలు, ఫలితాల ప్రకటన విధానం వంటి అంశాలను సవివరంగా వివరించారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు స్పష్టంచేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తి అవగాహనతో, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు పాల్గొన్నారు.

# ఆదరించండీ... వార్డు అభివృద్ధికి కృషిచేస్తా

**- కారు గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించండి**

**- జోరుగా ప్రచారంలో జైన రమేష్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : 27వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైన రమేష్ ప్రచార హోరు రోజు రోజుకు జోరుగా కొనసాగుతోంది.. శనివారం వార్డులోని పాతబీట్ బజారులో పార్టీ సీనియర్ నాయకులతో కలిసి షాపు షాపుకు విస్తృత ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని జైన రమేష్ అభ్యర్థించారు. సేవే తన జీవితలక్ష్యంగా చేసుకుని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి వెన్నంటి తక్షణమే పరిష్కరిస్తూ అందరిలో ఒక్కడిలో కలిసిపోతూ ఆపదలో నేనున్నాను అంటూ పేదప్రజానీకాన్ని ఆదుకుంటున్న జైన రమేష్ 27వ వార్డు బీఆర్ఎస్ పార్టీ తరుపున కౌన్సిలర్‌గా గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారంతో వార్డుకు మరిన్ని అభివృద్ధి నిధులు తీసుకొచ్చి సమస్యలకు శాశ్వత





పరిష్కారాలుచూపే అవకాశం ఉంటుందని, ప్రభుత్వ పథకాలు ప్రతీ అర్హుడికి అందేలా కృషిచేయడమే తన లక్ష్యమని తనను ఆదరించి తనకు మెజార్టీతో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని జైన రమేష్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. వార్డులోని రైల్వేఅండర్ బ్రిడ్జివద్ద సులభ్‌కాంప్లెక్స్ ఏర్పాటు, కూరగాయల మార్కెట్ వద్ద శాశ్వత దుకాణాల ఏర్పాటుకు, రోడ్ల మరమ్మతుకు, వార్డులో దెబ్బతిన్న రోడ్లను పునరుద్దరణ, నూతన డ్రైనేజీ ఏర్పాటు, వీధికుక్కలనియంత్రణతోపాటు అర్హులందరికి సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేవిధంగా చూడటం, ఆరోగ్యశిబిరాలు ఏర్పాటు చేసి వార్డుసభ్యులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. భారాస బలంతో.. సేవే లక్ష్యంగా మీ ముందుకు వచ్చిన తనను ఆదరించి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి ఆశీర్వదించాలని జైన రమేష్ కోరారు. కార్యక్రమంలో గులాబీశ్రేణులు, మహిళాకార్యకర్తలు పాల్గొన్నారు.

- ---

# ఆపేక్ష కాదు.. అభివృద్ధే నా లక్ష్యం!



**- మీ విశ్వాసమే నా విజయానికి మార్గం**

**- కమలం గుర్తుకు ఓటువేయాలని**

**మాచెర్ల స్వరూప భిక్షపతి విస్తృతప్రచారం**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఆపేక్షతో కాదని.. వార్డు అభివృద్ధే లక్ష్యంగా.. మీ విశ్వాసమే నా విజయానికి మార్గంగా జనగామ పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కమలంపార్టీ గుర్తుతో పోటీచేయడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరు తనకు పూర్తి మద్దతు తెలుపుతు మెజార్టీ ఓట్లు వేయాలని మాచెర్ల స్వరూప భిక్షపతి కోరారు. శనివారం బీజేపీ అభ్యర్థి మాచెర్ల స్వరూప భిక్షపతి 16వ వార్డులో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభ్యర్థి మాచెర్ల స్వరూప భిక్షపతి మాట్లాడుతూ మాటలతో కాకుండా కార్యాచరణే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న విద్యావంతురాలుకు ఒక అవకాశం ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. వార్డుసభ్యులకు అందుబాటులో ఉండేవిధంగా కార్యాలయం ఏర్పాటుచేయడం జరిగిందని, వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు సకాలంలో అందేవిధంగా కృషిచేస్తానని, పేదలు, బడుగు బలహీనవర్గాలకు ఉచిత వైద్యం అందించేందుకు, అలాగే యువత గ్రూప్ పరీక్షలకు స్టడీసెంటర్‌తోపాటు అగ్నిపథ్ ద్వారా ఆర్మీలో చేరేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటుచేస్తానని, కాలనీలోని సమస్యల ఫిర్యాదులు ఎ ప్ప టి క ప్పు డు ప రి ష్క రి ం చే ం దు కు కృషిచేయడంతోపాటు ఆడపిల్లలకు ఉచిత కరాటే శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం, లేబర్‌కార్డులు అందించేందుకు కృషిచేస్తానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. మీ సూచనల మేరకు సమస్యలు ఉన్నట్లయితే వాటిననుసరించి సదా మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి బీజేపీ పార్టీ కమలంగుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

# 35క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

తరిగొప్పుల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిలువచేశారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు తరిగొప్పుల మండలకేంద్రంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా 35క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రాజు తెలిపిన



వివరాల ప్రకారం.. టాస్క్ ఫోర్స్ ఏసిపి మధు సూదన్ ఆదేశాల మేరకు మండలకేంద్రంలో శుక్రవారం రాత్రి సుమారు 11గంటలకు దాడులు నిర్వహిం చామన్నారు. నిరుపేదలకు సన్నబియ్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని రీసైక్లింగ్ పేరిట సిద్దిపేట జిల్లాకు తరలించేందుకు మండలకేంద్రానికి చెందిన పర్వతం వెంకటయ్య, చెన్నూరి సుధాకర్ అనే వ్యక్తులు ఓ ఇంట్లో బియ్యం డంప్ చేశారని, నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా సుమారు 1లక్షా 22వేల 500విలువైన 35క్వింటాళ్ల బియ్యం పట్టుపడగా, బియ్యాన్ని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. పేదలకు అందవలసిన బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసిన, రీసైక్లింగ్ పేరిట రైస్ మిల్లర్లకు తరలించాలని చూసినా చట్టప్రకారం కఠినచర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. మండలకేంద్రం అడ్డాగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరగడం మండలవ్యాప్తంగా చర్చా నీయాంశమైంది. దాడులలో ఆర్ఎస్ఐ భానుప్రకాష్, టాస్క్‌ఫోర్స్ టీమ్ పాల్గొన్నారు.




# ఎన్నికల కౌంటింగ్‌కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్‌ను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్స్ ఏర్పాట్లు, టేబుల్స్ అమరిక, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు, త్రాగునీరు–శౌచాలయ సదుపాయాలు, విద్యుత్ సరఫరా ఇతర మౌళిక వసతులపై అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికలలో అత్యంత కీలకదశ అని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, పూర్తి పారదర్శకతతో సమయపాలనతో కౌంటింగ్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, మాస్టర్ ట్రైనర్లు సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# పులి దాడిలో రెండు దుడ్డెలు మృతి

నర్మెట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :



పులిదాడిలో రెండు దుడ్డేలు మృతిచెందిన సంఘటన నర్మెట మండలంలోని అమ్మాపురంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. శుక్రవారం రఘునాథపల్లి మండలం నుండి నర్మెట మండలంలోకి ప్రవేశించిన పులి అమ్మాపురం శివారులోని బర్రింకల చెరువు సమీపంలో రైతు చంద్రారెడ్డికి చెందిన రెండు దూడలపై దాడి చేయడంతో మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పులిపాదముద్రలను గుర్తించారు. అనంతరం సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వల్లంపట్ల మీదుగా ధూళ్మిట్ట మండలంలోకి పులి ప్రవేశించినట్లు వారు గుర్తించారు. రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎఫ్ఆర్ఓ కొండల్‌రెడ్డి తెలిపారు. బాధితరైతులకు నష్టపరిహారం అందించాలని రైతులుఅధికారులను కోరారు.

# క్రీడలలో సత్తాచాటిన సర్పంచ్ నీల కవిత

బచ్చన్నపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :




ని ఎం స ప క్రీడలలో కొడవటూ ర సర్పంచ్ నీలకవిత సత్తాచాటారు. జనగామ నియోజకవర్గ స్థాయిలో సీఎం కప్పు మహిళ విభాగంలో వంద మీటర్ల పరుగుపందెంలో రెండవ స్థానం షాట్ పుట్‌లో మూడవస్థానం పొందిన కొడవటూరు సర్పంచ్ నీలకవిత గెలుపొంది బహుమతులు సాధించారు. సర్పంచ్ నీల కవితను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఆలయ ఈవో వంశీ, మాజీ ఎంపిటిసి నీల మురళి అభినందనలు తెలియజేశారు.




# పెండెం కట్టయ్య వారసుడే రామానంద్

**-మున్సిపల్ చైర్మన్‌గా శ్రీలక్ష్మిరామానంద్**

**-ముందస్తుగా ప్రకటించిన ఎమ్మెల్యే దొంతి**

**-హర్షం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు**

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో కురువృద్ధుడైన స్వర్గీయ పెండెం కట్టయ్య వారసునిగా పెండెం రామానంద్‌ను రాజకీయాల్లోకి తీసుకొచ్చి ఆయనకు అండగా ఉంటున్నానని అదేవిధంగా



నర్సంపేటకు కాబోయే మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ అని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని



25వ వార్డులో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ పట్టణాభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని నర్సంపేట రాజకీయాలలో పెండెం కట్టయ్యది చెరగి ముద్ర అని ఆయన రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో రామానంద్‌ను పార్టీకి తీసుకొచ్చి రాష్ట్ర పీసీసీ మెంబర్‌గా చేశానన్నారు. రాబోయే రోజుల్లో కూడా లక్ష్మీరామానంద్‌లు పార్టీ తరుపున ప్రజలకు సేవ చేస్తారని ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి 30 వార్డులలో అధిక వార్డులను కైవసం చేసుకొని శ్రీలక్ష్మిరామానంద్‌ను చైర్మన్ చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే



తప్పదని ప్రజాపాలనను ఇచ్చిన హామీలను నెరవేర్చామన్నారు. రూ.85 కోట్లతో అన్ని వీధులను సీసీ రోడ్లను సీసీ రోడ్లుగా మార్చుతూ ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలను ఆదుకుంటామన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు చెప్పే బ్రోకర్‌మాటలు, లోఫర్ మాటలు ప్రజలు నమ్మకూడదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని గంటాపదంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్‌లతో పాటు కౌన్సిల్ అభ్యర్థి పెండెం శ్రీలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బూంపెల్లి దేవేందర్‌రావు, 24వ వార్డు కౌన్సిల్ అభ్యర్థి బత్తిని రాజేందర్, నాయకులు కాట ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు

నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల తాసిల్దార్ ముప్పు కృష్ణను మండలంలోని ఇటీవల స్థానిక ఎన్నికలు అయిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన లెంకాలపల్లి, సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్ తో పాటు అరవయ్యపల్లి సర్పంచ్. మాలోతు రామ్ లాల్ శనివారం మర్యాదపూర్వకంగా కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ముప్పుకృష్ణ మాట్లాడుతూ.. ఇటీవల గెలుపొందిన నూతన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించాలని ఆయన సూచించారు. గ్రామాభివృద్ధి ఎజెండాగా సర్పంచులు ముందుకు సాగాలన్నారు. అనంతరం తాసిల్దార్ తో పాటు కార్యాలయ సిబ్బందికి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది. గ్రామ పరిపాలన అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బీసీల వ్యతిరేక పార్టీ

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

బీసీ కులస్తుల వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్ అని తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు, కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడమే లక్ష్యంతో బీసీ బిల్లును ఆమోదింప చేశారన్నారు. అయితే బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడు బుట్టంగారి మాధవరెడ్డి బీసీ బిల్లుకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లి బిల్లును కొట్టివేయించారని, ఇలాంటి వ్యక్తికి బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికలలో మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో కేశవపూర్ పదవ వార్డు కౌన్సిలర్‌గా పోటీగా నిలిపిందన్నారు. ఇలాంటి బీసీ వ్యతిరేకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్లు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు పాల్పడి రాజ్యాంగా చట్టాలకు విరుద్ధమైన పాలన కొనసాగించిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చట్టాలను గౌరవిస్తూ అవినీతి లేకుండా పరిపాలన చేయాల్సిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. అలాంటి వారిని తమ కూతురు కవిత విమర్శిస్తుందంటే ఎంత అవినీతి జరిగిందో అర్థం అవుతుందన్నారు. చట్టబద్ధమైన రాజ్యాంగ చట్టాలను కేంద్ర ప్రభుత్వం సహితం ఉల్లంఘిస్తూ నియంత పాలన కొనసాగిస్తుందన్నారు. ఆర్టికల్ 14, 19,21ల ప్రకారం ప్రజలకు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని ఈ హక్కులను కేంద్ర ప్రభుత్వం కాల రాస్తుందన్నారు. ఉద్యమ ఆకాంక్షలకు భిన్నంగా పదేండ్ల పాలన కొనసాగిందని అలాంటి బీసీ వ్యతిరేక బిఆర్ఎస్ పార్టీని ఓడించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ జనసమితి పార్టీ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు



ఇస్తుందన్నారు. నర్సంపేటలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక తరుపున పట్టణంలో అంతర్గత రోడ్లు, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్, రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్‌తో పాటు బొనగాని రవీందర్, సాయికుమార్, గుంటి సంజీవ, సాంబరాతి మల్లేషం, మహబూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌రిపేరు చేయించిన సర్పంచ్ దంపతులు

నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మండలంలోని మూడు చెక్కల పల్లె గ్రామపం చాయ తీలో చెత్తను సేకరించే ట్రాక్టర్ పాడైపోయి మూలకు పడడంతో ఆ గ్రామ సర్పంచ్ సపావట్. కవితదేవు నాయక్ శనివారం రిపేర్ చేయించి మనుగడలోకి తీసుకువచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పాలకవర్గం లేకపోవడంతో గ్రామంలో చెత్త సేకరించేందుకు ఉపయోగించే ట్రాక్టర్ పర్యవేక్షణ కరువై పూర్తిగా పాడైపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కరించేందుకు గ్రామస్తుల సలహాలు సూచనల మేరకు. నూతన పాలకవర్గ సహకారంతో నేడు రిపేరు చేయించి ట్రాక్టర్ను మనగడ లోకి తీసుకువచ్చామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం తో పాటు పంచాయతీ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెయ్యెత్తిన చోట ఆర్టీసీ బస్సు ఆపాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు ప్రయాణికులు చేయత్తిన చోట తప్పనిసరి ఆపి ఆ బస్సును ప్రయాణికులు ఎక్కే విధంగా చూడాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ నుండి తెలంగాణ ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా నల్లబెల్లి మండలం కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు బస్టాండులో తప్ప వేరే ప్రాంతాలలో చేయి ఎత్తిన చోట బస్సు ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వివిధ పనుల నిమిత్తం నల్లబెల్లి మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు సాయంత్రం వేళల్లో తమ గమ్యాలకు చేరుకోవాలంటే ఆర్టీసీ బస్సులు చెయ్యెత్తిన చోట ఆపకపోయేసరికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇల్లు చేరాల్సి వస్తుందని ఆయన వాపోయారు. ఇప్పటికైనా వరంగల్ జిల్లా ఆర్టిసి రివిజనల్ మేనేజర్ నర్సంపేట డిపో మేనేజర్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బస్టాండ్ తో పాటు పల్లెవెలుగు బస్సులను ప్రయాణికులు చెయ్యెత్తిన చోట ఆపే విధంగా ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్లకు సైతం ఆదేశాలు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. లేని పక్షంలో ప్రయాణికుల పక్షాన వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు



చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమస్య పరిష్కారం కోసం స్థానిక పోస్ట్ ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్టులో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం. నాయకులు ఇనగాల రవి. ప్రసాదు రవీందర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగ్జీవన్ రావ్ విగ్రహ కమిటీ ఏర్పాటు

నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రావు విగ్రహ నిర్మాణ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచం గుర్తించిన మేధావుల్లో ఒకరైన కుల వివక్షత నిర్మూలన కోసం ఉద్యమాలు చేసిన మహనీయుడు జగ్జీవన్ రావ్ శిలా విగ్రహాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మహత్తర కార్యక్రమం కోసం నేడు జరిగే ప్రత్యేక సమావేశానికి బహుజన నాయకులు సామాజికవేత్తలు విద్యావంతులు మేధావులు హాజరుకావాలని కోరారు.

## పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మొదటి, మూడవ, ఐదవ సెమిస్టార్ ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్ తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్‌ని, కళాశాల కంట్రోల్లర్ ఆఫ్ ఎగ్జామ్స్ కమలాకర్‌ని కళాశాల అటానమస్ సెమిస్టర్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు కాకతీయ విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్‌ప్రొఫెసర్‌కె.ప్రతాప్‌రెడ్డి అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఫలితాల వివరాలు తెలిపారు. బి.ఎస్సీ లో 66.01, బి.ఏ లో 60శాతం, బి. కామ్ లో 75.79 శాతం ఓవరాల్ గా 67.5 ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ ఫలితాలు క్యూఆర్ కోడ్ లింక్ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీఁకళాశాల విద్య కమీషనర్ ఎ. శ్రీదేవ సేన, జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. బాల భాస్కర్, అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ వి. రాజేంద్ర ప్రసాద్ అందించిన సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలిపారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్



మల్లం నవీన్ తో పాటు యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మనోహర్,కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి ఎస్. కమలాకర్, కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్య నారాయణ, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజీరు, డా. భద్రు, గణేష్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ నర్సంపేట డిపో డ్రైవర్లకు నగదు బహుమతి

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఆర్టీసీ ప్రమాద రహిత మాసోత్సవ ముగింపు సందర్భంగా డిపో ఉద్యోగులు డ్రైవర్లు భాస్కర్, సాంబయ్య, రవి సర్వీస్ యందు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎలాంటి ప్రమాదాలు చేయకుండా డ్యూటీ చేసినందుకు డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి నగదు బహుమతి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# కోటంచలో పటిష్టమైన ఏర్పాట్లు

**నేడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక**
**భద్రత ఏర్పాట్లను పరిశీలించిన**
**జిల్లా కలెక్టర్, ఎస్పీ**

రేగొండ జనవరి 07 ప్రభాతవార్త :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించడానికి నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరి శెట్టి సంకీర్త్ తో పాటు జిల్లా అన్ని శాఖల అధికారులు కొడవటంచకు చేరుకొని భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. హెలిపాడ్ పరిసర ప్రాంతాల భద్రత, ఆలయ చుట్టుపక్కల స్థలాలను, వాహనాల పార్టీలను పరిశీలించారు.



విద్యుత్ ఏర్పాట్లను విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న వివిఐపి అతిథి గృహాన్ని పరిశీలించారు. సీఎం నేడు ఆదివారం కోడవటంచకు హెలిపాడు ద్వారా చేరుకొని అక్కడి నుండి కాన్వాయ్ లో ఆలయానికి చేరుకుంటారు. ఆలయంలో లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. 12 కోట్ల 15 లక్షల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. వివిఐపి అతిథి గృహంలో కాసేపు తీరి ముఖ్యులతో మాట్లాడనున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఆయన వెంట మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క రానున్నారని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోటంచకు వస్తుండడంతో ఇప్పటికే పోలీసు బలగాలు పటిష్ట బందోబస్తున ఏర్పాటు చేశాయి. ములుగు, భూపాలపల్లి ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు ప్రత్యేక పోలీసు బలగాలతో భారీ బందోబస్తు నిర్వహించనున్నారు.

## చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి,**
**సీనియర్ సివిల్ జడ్జి ఏ నాగరాజు**
**చట్టపరమైన సమస్యలుంటే సంప్రదించాలని పిలుపు**

చిట్యాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



రైతులు రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి ఏ నాగరాజు ఉన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రైతు చట్టాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ నాగరాజ్ హాజరై మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే వెన్నుముక రైతన్నలు ఎలాంటి దోపిడీలకు గురికాకుండా ఉండాలనే సంకల్పం న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులు ప్రధానంగా ఫర్టిలైజర్స్, పెద్దిసైడ్స్ తీసుకునే క్రమంలో తప్పకుండా సంబంధిత షాపు నుండి బిల్లులు పొందాలని సూచించారు. చట్టాలను అమలు చేసేది, సవరించేది ఆయా ప్రభుత్వాలేనని గుర్తు చేశారు. చట్టాలకు లోబడి ప్రతి పౌరుడు ఉండాలని, చట్టాలను ధిక్కరిస్తే కటకటాల్లోకి వెళ్లడం తప్పదని హెచ్చరించారు. ప్రధానంగా రైతన్నలను దోపిడీలకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అలాగే మండలంలో నిర్వహించబడుతున్న, ఫర్టిలైజర్స్, సెట్టిసైడ్స్ లను నిత్యం తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. షాపులను పర్యవేక్షి ంచిన, తనిఖీలు చేపట్టిన వివరాలను 15 రోజుల్లో తమకు అందజేయాలని ఆదేశించారు. నకిలీ పురుగు మందులు, విత్తనాలను విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తేమ సాకుతో రైతుల పంటల ఉత్పత్తులలో కోతలు విధిస్తున్నట్లు రైతులు జడ్జికి ఏ కరువు పెట్టారు. స్పందించిన ఆయన ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై అధికారులు చూడాలని ఆదేశించారు. ప్రధానంగా రైతులు సేంద్రీయ పద్ధతిలో పంటలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానంగా, సాగునీటి ప్రాజెక్టుల పనితీరు, ఎదురవుతున్న సమస్యలు, పంటల ఉత్పత్తుల అమ్మకాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి. శ్రీనివాస్, స్పెషల్ పి.పి.నిమ్మల విష్ణువర్ధన్, చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి, మండల వ్యయసాయ అధికారి శ్రీనివాస రెడ్డి, ఏ ఈ ఓ లు రమణ, సన్నీ, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, కొత్తూరి మహేందర్ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ ఆరేపెల్లి తిరుపతి, రైతులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఒక్కరోజు సమ్మెకు దూరంగా ఉండాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



ఫిబ్రవరి 12 తలపెట్టిన ఒక్కరోజు సమ్మెకు కార్మికులు దూరంగా ఉండాలని భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సూచించారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 12 వ తేదీన ఒక్క రోజు సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందని, కానీ ఈ సమ్మెలో అత్యధిక డిమాండ్లు సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు అని సింగరేణి యాజమాన్యం తీర్చగలిగిన కూడా కావని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని, అటువంటి అప్పుడు సింగరేణి కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన అవసరం లేదని ఆయన అన్నారు. వివిధ కారణాల వల్ల ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిలో, తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని ఆయన తెలిపారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో మరియు భూగర్భ గనులలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందనే విషయం కార్మికులకు తెలిసిందేనని, లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పాటును అందిస్తుందని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన ఉత్పత్తి సాధిస్తూ కంపెనీకి సహకరించాలని అవసరం ఉందన్నారు. కార్మికులు ఒక్కరోజు సమ్మె చేస్తే సుమారు 77 కోట్ల నష్టం వాటిల్లుతుందని, కార్మికులు 12 కోట్ల వేతనాలు కోల్పోతారని, ఒక్కరోజు ఒకటి పాయింట్ 2.20 లక్షల టన్నుల ఉత్పత్తికి నష్టం వస్తుందని ఆయన తెలిపారు. అందువలన తలపెట్టిన ఒక్కరోజు సమ్మెను సింగరేణి కార్మికులు దూరంగా ఉండాలని ఆయన కోరారు.

## గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

**గ్రామ సభలో సర్పంచ్ చాట్ల విజయరవీందర్**

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి07, ప్రభాత వార్త:



మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయరవీందర్ లు అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు సమస్యలను సర్పంచ్ చాట్ల విజయరవీందర్ ల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సైడ్ డ్రైనేజ్ నిర్మాణాలు, వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చర్యలు చేపట్టడం, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటుతో పాటు గ్రామ శివారులో నూతన బస్టాండ్ సమీపంలో అక్రమంగా ఏర్పడ్డ డబ్బాల తొలగింపులాంటి వాటికి గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు.

**జయశంకర్ వార్త**
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నా పాక ఆలయాన్ని సందర్శించిన జడ్జి నాగరాజు

చిట్యాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :



మండలంలోని నైన్ పాక గ్రామంలో ఉన్నా పాక లక్ష్మీ నరసింహ స్వామి సర్వతోభద్ర ఆది ఏకశిలా క్షేత్రం దర్శించుకున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు పెంద్యాల ప్రభాకరాచార్యులు దేవాలయ విశిష్టత వివరించి అతని పేరున అర్చన చేసి ఆశీర్వదించారు. జడ్జి వెంట ఎస్ఐ శ్రావణ్ కుమార్ , అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి .శ్రావణ్ రావు, స్పెషల్ పి పి ఎన్ విష్ణువర్ధన్ రావు, న్యాయవాది మంగళపల్లి రాజ్ కుమార్, సూపరింటెండెంట్ పి. రఘురాం ,టైపిస్టు కం అసిస్టెంట్ అంబాల దేవేందర్, గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్, దేవాలయ చైర్మన్ కట్టెకొల్ల పెద్ద మొండయ్య, ఉప సర్పంచ్ గడ్డి రాములు, యాదండ్ల మహేష్ లు ఉన్నారు. ఆలయాన్ని సందర్శించిన సివిల్ జడ్జి ని గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు .

## విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఎంఈఓ కోడెపాక రఘుపతి**

చిట్యాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు.ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రామా బాయ్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ కోడెపాక రఘుపతి హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అంబేద్కర్, పూలే , రామా బాయ్ అంబేద్కర్ లాంటి మహనీయుల ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు తీసుకువెళ్లాలని అన్నారు. అనంతరం హనుమకొండలోని లావణ్య హాస్పిటల్ డాక్టర్ ఏకు నవీన్ అరుంధతి సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు కన్నె యుగేందర్, ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేష్,మిట్టపల్లి మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల సతీష్ కుమార్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ రఘుపతి, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, విద్యార్థి నాయకులు వాసాల రాకేష్, వంశీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త 7 ఫిబ్రవరి



సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలి

**వర్ధన్నపేట ఏ.సి.పి అంబటి నర్సయ్య**

**పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్**

వర్ధన్నపేట ఫిబ్రవరి 07ప్రభాతవార్త



వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేం దుకు ఓటర్లలో ధైర్యాన్ని నింపేందుకు పోలీసులు కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు పట్టణం లో కవాతు చేపట్టారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపారు. ప్రజలు ఎవరికీ భయపడకుండా, ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని కోరారు. ఎన్నికల విధుల్లో భాగంగా వచ్చిన కేంద్ర బలగాలతో కలిసి పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించి శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఏ.ఎఫ్ హైదరాబాద్ 199 బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ టి.పి భగేల్,ఇన్స్పెక్టర్ రమణ రెడ్డి, ఖలీద్ అహ్మద్, స్థానిక ఎస్.ఐ సాయిబాబు, రాజు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రయదారులపై కేసు నమోదు

మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి7,ప్రభాత వార్త:..



మహబూబాబాద్ పట్టణంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నిందితులను అరెస్ట్ చేసినట్లు టౌన్ సి ఐ రవీందర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో పెట్రోలింగ్ చేస్తుండగా స్థానిక బీసీ కాలనీ సమీపంలో నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని వారిని విచారించగా వారు జమనగుంట్ల భువనచందర్, నందమూరి నగర్ కాలనీ, మహబూబాబాద్, ఐలబోయిన నరేష్, ఇందిరా కాలనీ, మహబూబాబాద్, బోడ వంశీ, హనుమాన్ టెంపుల్ (బాబాగుట్ట), మహబూబాబాద్, పారిపోయిన వ్యక్తి బానోతు అరవింద్/ పండు జగ్యతండా, బయ్యారం మండలం అని చెప్పి, పారిపోయిన వ్యక్తి బానోత్ అరవింద్ అను అతడు అరకు ప్రాంతాల నుండి గంజాయిని తెచ్చి వారికి అమ్మేవాడని, అతని దగ్గర ఈ యువకులు గంజాయిని కొనుక్కొని తాగడమే కాకుండా ఇతరులకు విక్రయి స్తున్నట్టు ఒప్పుకున్నారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి పొట్లాలుగా కట్టిన సుమారు 1,65,500/ రూ,,ల విలువైన 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఒక సెల్ ఫోన్ సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి రిమాండ్ కు పంపినామని మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

గార్ల,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:




కార్మికులకు గొడ్డలిపెట్టుగా మారిన నాలుగు లేబర్‌కోడ్ లను రద్దు చేయాలని ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ కోరారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాదించుకున్న 29చట్టాలను మోడీ ప్రభుత్వం కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందన్నారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేసి హామాలీ సంక్షేమ బోర్డు, బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రదర్శనలో అంబటి వీరస్వామి, అప్పిరెడ్డి, మౌలానా, శ్రీను, లల్లూ, వెంకన్న, సర్వయ్య, ప్రవీణ్, సర్వర్, మల్లయ్య, సాయి, ఇస్తారి, దాసు, కోటయ్య, రాంబాబు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ యాప్‌పై అవగాహన

**-మండల వ్యవసాయ అధికారి కే.రాజు**

బయ్యారం,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:



మండలంలోని మొట్లతిమ్మాపురం గ్రామ రైతులకు నూతన యూరియా యాప్‌పై శనివారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు అవగాహన కల్పించారు. యూరియా బుకింగ్ చేసే విధానం, అవసరమైన వివరాల నమోదు, ఎదురయ్యే సమస్యల పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ బిజ్జా సాంబరావుకు యూరియా యాప్ వినియోగంపై ప్రత్యేక ప్రదర్శనతో శిక్షణ ఇచ్చి యాప్ వినియోగంపై అవగాహన లేని రైతులకు సహాయం చేయాలని కోరారు. బయ్యారం మండల రైతులకు ఈ యాప్ ద్వారా బుకింగ్ చేసుకొనుటకు శుక్రవారం నుండి బయ్యారం, గార్ల, మహబూబాబాద్ మండలాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేశామన్నారు. రైతులు ఈ మూడు మండలాల్లో ఉన్న ఎరువుల షాపుల్లో మూడు మండలాల రైతులు మాత్రమే యూరియా కొనుగోలు చేయడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అఖిల్ పాల్గొని రైతులకు పూర్తి సహకారం అందించారు.

## జిల్లాల కుదింపుపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



జిల్లాల కుదింపు విషయంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చ జరిగితుందని, ఇ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఉమ్మడి జిల్లా గండ్ర యువసేన అధ్యక్షులు, గణపురం పిఏసీఎస్ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం భూపాలపల్లి పర్యటనలో భాగంగా ముఖ్యంగా తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ పేరుతో ఏర్పాటు చేసిన భూపాలపల్లి జిల్లా విషయంలో క్లారిటీ ఇవ్వాలని, లేని పక్షంలో మరో ఉద్యమం చేయాల్సి వస్తుందని, అలా కానీ హామీలతో అధికారంలోకి వచ్చి 26 నెలలు గడిచిన హామీల అమలులో జాప్యం చేస్తున్నారని ఓట్లు వస్తే తప్ప ప్రజలు గుర్తుకు వచ్చే పరిస్థితి లేనట్టు ప్రభుత్వ తీరు ఉందని పూర్ణచంద్రారెడ్డి అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ముఖ్యంగా రైతులను నట్టేట ముంచారని, కనీసం యూరియ ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని, నాడు కెసిఆర్ పాలనలో పంటకు(నాట్లకు) రైతుబంధు పడితే నేడు రేవంత్ పాలనలో ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు నిధులు అన్నట్లు ఉందని, రైతులకు బోనస్, రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను బెదిరిస్తూ, అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేయాలని పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మల్యాల పిహెచ్‌సిని తనిఖీ చేసిన డియంహెచ్‌వో

**-డాక్టర్ రవిరాథోడ్**

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:



మండలంలోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, బెతోల్‌లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో లభ్యమవుతున్న సుపాయాలు, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో మాట్లాడుతూ తల్లీ, శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, మధుమేహం, రక్తపోటు అసంక్రమణ వ్యాధుల తనిఖీ, నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు 100శాతం పూర్తియ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అర్జున్, కొప్పు ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ సెంటర్లలో అదనపు రుసుం వసూలు చేస్తే కఠిన చర్యలు

**-తహశీల్దారు నాగరాజు**

బయ్యారం,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:



మండలంలోని మీసేవ కేంద్రాల్లో నిర్వహకులు అదనంగా రుసుం వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బయ్యారం మండల తహశీల్దారు నాగరాజు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో మీసేవ సెంటర్ల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో ధరల పట్టిక ప్రకారం రుసుము తీసుకోవాలని, అధనంగా తీసుకున్నట్లు ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవన్నారు. ధరఖాస్తులు స్వీకరించిన సమయంలో అన్ని పత్రాలు పరిశీలించి అప్‌లోడ్ చేయాలని సూచించారు. సర్టిఫికెట్లు ఇప్పిస్తామని దళారులు చెప్పే మాటలు నమ్మవద్దని తెలిపారు.

## బయ్యారంలో అక్రమంగా ఇసుక తోలకాలు

బయ్యారం,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలోని కొంతమంది పాలవాగు నుండి ఇసుక అక్రమార్కులు జెసిబిల సహాయంతో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం దామర చెరువు రోడ్‌లో పాలవాగు నుండి జెసిబిల సహాయంతో ఇసుకను ట్రాక్టర్లకు నింపి తోలకాలు నిర్వహిస్తున్నారని తద్వారా భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహశీల్దారు నాగరాజును వివరణ కోరగా మండలేంద్రంలో ఎవరికి ఇసుక అనుమతులు ఇవ్వలేదని ఎవరైనా వాగుల నుండి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## సీఎం కప్ కబడ్డీలో ఇనుగుర్తి జట్టుకు ప్రథమ స్థానం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:





నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడల్లో ఇనుగుర్తి మండల జట్టు ఆధిపత్యం ప్రదర్శించింది.. శనివారం నాడు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ఇనుగుర్తి మండల జట్టు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, ప్రత్యర్థి జట్లను చిత్తు చేస్తూ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. విజేతలుగా నిలిచిన జట్టును, క్రీడాకారులను స్థానిక ఫిజికల్ డైరెక్టర్లు ప్రణయ్, మధుకర్, కవిత మరియు మహేశ్వరి లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇనుగుర్తి క్రీడాకారులు అసాధారణమైన క్రీడా నైపుణ్యాన్ని, క్రమశిక్షణను ప్రదర్శించారని కొనియాడారు. ఇదే ఉత్సాహంతో రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో కూడా అద్భుత విజయం సాధించి మండలానికి, నియోజకవర్గానికి గర్వకారణంగా నిలవాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా గెలిచిన క్రీడాకారులకు గ్రామస్తులు, మండల నాయకులు అభినందనలు తెలిపారు.

## చిన్ననాగారంలో అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు

ఇనుగుర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

చిన్ననాగారంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ ముత్యాలమ్మ బోనాల జాతర సందర్భంగా దేవస్థానం నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. 9వ తేదీ వరకు జరిగే పోటీలను ఎస్సై కరుణాకర్ ఎంపీడీవో పార్థసారథి, సర్పంచి చెడుపాక సుజాత యాకయ్య, ఉపసర్పంచ్ తుమ్మనపల్లి సతీష్ చారి,వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడా పోటీలను ఆనందోత్సాహాల మధ్య ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. సర్పంచి సుజాత యాకయ్య మాట్లాడుతూ.. 12 సంవత్సరాల తర్వాత ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో



కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం అపూర్వమని పోటీలను అందరూ స్వాగతిస్తూ గ్రామ ఐక్యతను చాటి చెబుతూ ఆదర్శంగా నిలవాలని క్రీడాకారులకు,గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మునిగంటి సరిత రాజు, ముత్యాల సోమక్క, బైరు వెంకటేశ్వర్లు గౌడ్, నిడిగంటి చంద్రమోళి, చెడుపాక సురేష్, వై.శ్రీనివాస్, గుండాల మంగమ్మ, చెడుపాక అలివేలు, జిపి కార్యదర్శి గండు అనిల్ కుమార్ గౌడ్, గుర్రం సత్యం గౌడ్, క్రీడా నిర్వాహక కమిటీ బైరు శ్రీనివాస్ గౌడ్, ప్రగతి వెంకన్న, బైరు వినయ్, చెడుపాక వెంకన్న, చెడుపాక రమేష్, నాయకులు బైరు అశోక్ గౌడ్, కొయ్యడి యాకాంతం గౌడ్, దాసరి ప్రకాష్, పటేల్ కొమురయ్య, జొన్నలగడ్డ అశోక్ రెడ్డి, ఉడుత కొమరుమల్లు, యాకాంతం తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత కేసు నమోదు : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని దుర్గా భవాణితండా శివారులో 9క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను పట్టుకుని కేసునమోదు చేయడంతోపాటు ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.శనివారం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....దుర్గాభవాణి తండా క్రాస్‌రొడ్డువద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో అనామానస్పదంగా ఉన్న ఆటోను ఆపి తనిఖీ చేయగా పిడిఎస్ బియ్యంను గుర్తించి విచారించిన క్రమంలో నర్సింహులపేట మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన గోపారం సోమయ్య బియ్యం వ్యాపారం చేనస్తున్నారని, కొమ్ములవంచ గ్రామానికి చెందిన పి వెంకన్న ఆటో డ్రైవర్‌తోపాటు నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన వంజర్లపల్లి నాగేశ్వర్‌రావు ముగ్గురిపై కేసు నమోదు చేయడంతోపాటు బియ్యం,ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.



## అందుబాటులో ఫర్టిలైజర్ విక్రయకేంద్రం

### కాచికల్‌లో ప్రారంభం : సర్పంచ్ ఇట్టె లీలా

నెల్లికుదురు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

రైతులకు కావల్సిన యూరియా వంటి ఫర్టిలైజర్ అందుబాటులో




ఉండేందుకు ఎర్రబెల్లిగూడెం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కాచికల్ గ్రామంలో నూతనంగా ఫర్టిలైజర్ విక్రయకేంద్రంను కాచికల్ సర్పంచ్ ఇట్టె లీలాదేవెందర్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పులి సుభాష్,కాచికల్ గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

నెల్లికుదురు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రజాపాలన ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసడుతున్న సంక్షేమ పథకాలే మున్సిపాలిటీల్లో అభ్యర్దులను గెలిపిస్తాయని మండలానికి చెందిన డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,నాయకులు ఆకుతోట సతీష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మానుకోట మున్సిపాలిటీలోని 26వ వార్డులో జిల్లా పార్టీ అద్యక్షురాలు భూక్య ఉమామురళీనాయక్‌తో కలిసి ఓటర్లను కలుస్తు,పార్టీ సంక్షేమాలు వివరించామని మేజారిటీ ప్రజలు కాంగ్రేస్ వైపే ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన నాయకులు పలువురు పాల్గొన్నారు.






## యువజన ఉత్సవాలలో...

### ప్రభుత్వ జూనియర్ కళాశాల వాలంటీర్ల ప్రతిభ

నెల్లికుదురు,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన యువజన ఉత్సవాలలో నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల, విళీళీ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటి



వివిధ పోటీలలో బహుమతులు గెలుచుకోవడం విశేషంగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూప్ డాన్స్ లో ద్వితీయ బహుమతి సింధు, అంజలి, అఖిల, సిరి చందన, మనోజ్ఞ, నందు పద్య రచనలో ప్రథమ బహుమతి షేక్ సలీం, డిబేట్ లో ప్రథమ బహుమతి అ ఖిల్, నితిన్, సోలో సాంగ్ విభాగంలో ప్రథమ బహుమతి కే. నందిని, ఉపన్యాస విభాగంలో ప్రథమ బహుమతి ఎం. జేమ్స్ లను ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ పెద్దూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యతో పాటు సేవ, సంస్కృతి, సామాజిక బాధ్యతలలో ముందుండాలని సూచించారు. యువజన ఉత్సవాలలో సాధించిన ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి. శ్రీనివాస్, ఎమ్. ప్రకాష్ బాబు, శ్రీనివాస్, మహేందర్ సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్ లక్ష్మణ్ గౌరీ శంకర్ లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా యంగ్ స్టార్ యూత్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

ఇటీవల తాటి చెట్టుపై నుండి జారిపడి మృత్యువాత చెందిన చిన్నముప్పారం గ్రామానికి చెందిన నిరుపేద గీత కార్మికుడు సుదగాని నాగయ్య కుటుంబానికి యాదవ్ యంగ్ స్టార్ యూత్ సభ్యులు అండగా నిలిచారు. ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులను చూసి చలించిపోయారు. యూత్ అధ్యక్షులు జక్కుల కృపాకర్ ఆధ్వర్యంలో నాగయ్య కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల నగదుతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. యాదవ సంఘం పెద్దలు మరియు యూత్ సభ్యులు చందాలు వేసుకొని ఈ మొత్తాన్ని సమకూర్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కృపాకర్ మాట్లాడుతూ.. ఒక నిరుపేద కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరం. వారి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మా యూత్ సభ్యులందరం కలిసి ఈ చిన్న సాయాన్ని అందించాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, యంగ్ స్టార్ యూత్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



## నిధులకోసం ఎదురు చూపులు..

**-నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిధులు లేక పాలనా కష్టాలు**

**-పలిమెల మండలంలోని 8 పంచాయతీల్లో ఒకే పరిస్థితి**

*పలిమెల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

పలిమెల మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు నిధుల కొరతతో తీవ్ర పాలనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల పరిధిలోని మొత్తం 8 గ్రామపంచాయతీల్లోనూ అభివృద్ధి పనులు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల అనంతరం బాధ్యతలు చేపట్టినప్పటికీ, ఇప్పటివరకు సరైన నిధులు విడుదల కాకపోవడంతో గ్రామాల్లో మౌలిక



వసతుల నిర్వహణే భారంగా మారింది. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, సీసీ రోడ్ల మరమ్మతులు వంటి నిత్యావసర పనులకు కూడా నిధులు అందుబాటులో లేకపోవడంతో సర్పంచులు ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. గత పాలకమండలి కాలానికి సంబంధించిన బకాయిలు ఉండటంతో కొత్తగా చేపట్టాల్సిన పనులు పూర్తిగా ఆగిపోయాయి. గ్రామాల్లో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ, నిధుల లేమితో అభివృద్ధి కార్యాచరణ ముందుకు సాగడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించలేక పాలనపై నెపం పడుతోందని వారు పేర్కొంటున్నారు. తక్షణమే గ్రామపంచాయతీలకు అవసరమైన నిధులు విడుదల చేయాలని, అప్పుడే గ్రామాభివృద్ధి పనులు వేగంగా సాగుతాయని సర్పంచులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిధుల విడుదల ఆలస్యం కొనసాగితే గ్రామీణాభివృద్ధి తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు కోరుతున్నారు.

## జ్ఞానం నైపుణ్యం దృక్పథం ప్రాంగణ నియమాకాలలో కీలకపాత్ర పోషిస్తాయి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

అకడమిక్స్‌తో పాటు జ్ఞానం, నైపుణ్యం, దృక్పథం ప్రాంగణ నియామకాలలో కీలకపాత్ర పోషిస్తాయని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రారాజు అధ్యక్షతన నిర్వహించిన మెగా జాబ్‌మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జాబ్‌మేళాను ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అకడమిక్‌గా ముందుండటం ఒక ఎత్తయితే, నైపుణ్యాలు మరో ఎత్తు అన్నారు. అంకితభావం, నిబద్ధత వ్యక్తిని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని తెలిపారు. విశ్వవిద్యాలయంలో ప్రముఖ సంస్థలైన సి.ఐ.ఎస్. టెక్నాలజీస్, పేటియం, గీకే, మేజిక్ బస్ సంస్థలు సుమారు 400 మంది విద్యార్థులకు ప్రాంగణ నియామకాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్స్ డా. ఎన్. రమణ, డా.కే.భిక్షాలు, సి.ఐ.ఎస్. టెక్నాలజీస్ ప్రతినిధి కిరణ్, పేటియం సంస్థ ప్రతినిధి ప్రేమ్‌కుమార్, గీకే సంస్థ ప్రతినిధి సందీప్‌కుమార్, మేజిక్ బస్ సంస్థ ప్రతినిధి రాకేష్, ప్లేస్‌మెంట్ అధికారులు డా.సంతోష్, బొల్లంకిరణ్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు వివిధ రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డా. చిర్రారాజు తెలిపారు.







## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

సీఎం సహాయనిధి ద్వారా గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను శనివారం



పంపిణీ చేశారు. ఈ మేరకు గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను సదరు లబ్ధిదారులకు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ చొరవతో గూడూరు కి చెందిన ఇండ్ల సులోచనకు రూ. 1.60 లక్షలు, దొంతోజు సునీతకు రూ. 28500లు సీఎం సహాయనిధి నుండి మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, డిసిసి కార్యదర్శి కొమ్మాలు, ఎండి రసూల్, ఒర్సు భాగ్యలక్ష్మి ్ర, శివరాత్రి సంపత్ లతో పాటు పలువురు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి.

*కేసముద్రం, ఫిబ్రవరి 07 ప్రభాత వార్త.......*

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లో చేరారు.



శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సామ శ్రీనివాస్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రస్తుతం జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడానికి శతవిధాల ప్రయత్నాలు, కుట్రలకు పాల్పడుతుందని, ప్రజలందరూ బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కృషిచేసి అమ్మినాపురం పరిధిలోని ఐదు, ఆరు వార్డు కౌన్సిలర్లను గెలిపించుకోవాలని సూచించారు. ఇందుకు కృషి చేసిన అమీనాపురం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్, ఇంటికన్నె ఉపసర్పంచ్, మండల బిఆర్ఎస్ నాయకులు గణపారపు రమేష్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు సోలాపురపు యాకూబ్ రెడ్డి, సీనియర్ ఉద్యమ కళాకారులు తరాల సంపత్, సోషల్ మీడియా కన్వీనర్ తరాల విజయ్ లను శంకర్ నాయక్ అభినందించారు.

# మీరు ఓటు వేస్తే మేము అభివృద్ధి చేస్తాం

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

*వర్ధన్నపేట ఫిబ్రవరి7 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని విజయ తీరాలకు చేరుస్తాయని రాష్ట్ర సమాచార, రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీలో స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటు వేసే బాధ్యత ప్రజలది అయితే, ఆ ఓటుకు విలువ ఇచ్చి అభివృద్ధి చేసే బాధ్యత మాది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. అధికారంలో మేము (కాంగ్రెస్) ఉండగా, ప్రతిపక్షాలు ఇష్టం వచ్చినట్లు



వాగ్దానాలు చేయడం హాస్యాస్పదం అన్నారు. అసలు వాళ్లు అధికారంలో లేకుండా అభివృద్ధి ఎలా చేస్తారో ప్రజలే ఆలోచించాలని అన్నారు.

**సంక్షేమ పథకాలే మా ఆయుధాలు**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే పేదల కోసం అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని వివరించారు. గత పాలకులు గురుకుల పాఠశాలలను కోళ్ల ఫారాలు, రైస్ మిల్లుల్లో నిర్వహించిన ప్రదేశాల్లో ఏర్పాటు చేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలు, విద్యార్థినులకు కాస్మెటిక్ చార్జీలను పెంచి వారికి అండగా నిలిచామని చెప్పారు. ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టారని గుర్తు చేసారు. తమ ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేయడంతో పాటు, వరికి 500 బోనస్ ఇచ్చి రైతన్నను ఆదుకుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు ఆయూబ్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మాజీ పి.ఏ.సి.ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, తుల్లా రవి, యూత్ అధ్యక్షుడు భాను, కుల్లా యాకాంతం, 12 వార్డుల అభ్యర్థులు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## పారాత్రో బాల్ విజేతలకు అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

ఫిబ్రవరి 3నుంచి 5వరకు రాజస్థాన్ రాష్ట్రం, జైపూర్‌లోని సింగానియా యూనివర్సిటీలో నిర్వహించిన పారా త్రో బాల్ పోటీల్లో కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు పథకాలు సాధించడం పట్ల విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో కాకతీయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి ఎం.రాజేందర్ రజత పథకం సాధించగా, ఎం.హెచ్.ఆర్.ఎం పరిశోధక విద్యార్థిని డి.రమాదేవి, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పరిశోధక విద్యార్థిని ఎం. కృష్ణవేణి కాంస్య పథకాలు సాధించారు. ఈ సందర్భంగా విజేతలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, డిఫరెంట్లీ ఏబుల్డ్ విభాగ సంచాలకులు డా.ఎ.రాజు అభినందించారు. ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ బండి శ్రీనివాస్**

*నెల్లికుదురు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

ప్రభుత్వంచే బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందిస్తు బాలింతలు, చిన్నారులకు విశేష సేవలందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని రామన్నగూడెం సర్పంచ్ బండి శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. శనివారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం లో నిర్వహించిన చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరై సర్పంచ్ చేతుల మీదుగా గుడ్లు, విటమిన్‌లతో కూడిన ఆహార పదార్ధంలను పంపిణీ చేసిన అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో



తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్‌వాడీ నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి సునిత, అంగన్‌వాడీ టీచర్ స్వరూపరాణి, వెంకటలక్ష్మి, ఎఎన్ఎం ఉపేంద్ర , ఆశావర్కర్లు, గర్భిణిస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## జూకల్ హై స్కూల్ విద్యార్థులకు అరుదైన అవకాశం

### ఇస్రో సందర్శనకు 50 మంది విద్యార్థుల ఎంపిక

### అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

చిట్యాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :



మండలంలోని జూకల్ హై స్కూల్ కు చెందిన 50 మంది విద్యార్థులకు అరుదైన అవకాశం లభించింది. ఇస్రోను సందర్శించేందుకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందనలు వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈనెల 26న విద్యార్థులు ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ)ను సందర్శనకు అనుమతి లభించింది. విద్యార్థులు ఇస్రోను సందర్శించి, రాకెట్లను ప్రత్యక్షంగా వీక్షి ంచే అవకాశం పొందడమే కాకుండా, ఇస్రో శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా మాట్లాడే అరుదైన అవకాశం లభించడం గొప్ప అవకాశం గా భావిస్తున్నారు. ఈ అరుదైన అవకాశాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులను అభినందించారు. ఇస్రోను సందర్శించడం విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. కృష్ణ , ఉపాధ్యాయ బృందాన్ని, అలాగే విద్యార్థిని-విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అలాగే జిల్లాలో మరి కొంతమంది విద్యార్థులకు ఇస్రోను సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ విజయపాల్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ , జిల్లా సైన్స్ అధికారి శ్రీ బి. స్వామి , జి సి డి ఓ శైలజ , ప్లానింగ్ ఆఫీసర్ రాజగోపాల్ , ఉపాధ్యాయులు నాగవల్లి రూప, మారం స్వరూప, గాజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## ఓరుగల్లు కోట శిల్పాలు అద్భుతం కుటుంబ సభ్యుల తో కోట ను సందర్శించిన కమీషనర్

వరంగల్ సిటి ఫిబ్రవరి7 ప్రభాతవార్త



ఓరుగల్లు కోట లోని రాతి శిల్పా లు అద్భుతం అని సందర్శకులు కొనియాడారు. శని వారం వరం గల్ మున్సిపల్ కమీష నర్ చాహత్ బాజ్ పాయ్ తన కుటుంబ సభ్యులు,వివిధ దేశాల వారు పలువురు వేరువేరుగా కోటను సందర్శించారు.13 దేశాలకు చెందిన విదేశీయులు కోట లోని రాతి కట్టడాలు చూసి సందడి చేశారు.వివిధ రాష్ట్రాలకు చెందిన 40 మంది విద్యార్థులు నిట్ ప్రొఫెసర్ హరికృష్ణ నేతృత్వంలో ఓరుగల్లు కోట చరిత్ర ను తెలుసుకున్నారు. అదేవిధంగా మై భారత్ డిపార్ట్మెంట్ సూపరిడెంట్ బానోత్ దేవీలాల్ నేతృత్వంలో కేరళ ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా 37 మంది విద్యార్థులకు కోట లోని పర్యాటకశాఖ గైడ్ దేనబోయిన రవి యాదవ్ శిల్ప సౌందర్యాలను,వాటి చరిత్ర ను వివరించారు. స్వయంభు ఆలయంలోని శిల్పాలను చూసి విదేశీయులు స్వదేశీయులు మంత్రముగ్ధులయ్యారు. ఏకశిల కొండను, కుష్మహల్,రాతికోట,మట్టి కోట,కళా తోరణాలు వారి ని ఎంతో ఆకర్షించాయి. వారి వెంట టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్,సౌండ్ అండ్ లైట్ షో ఇన్చార్జ్ అజయ్, పురావస్తు శాఖ సిబ్బంది, పోలీస్ అధికారులు ఎస్సై నరేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధికార పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యం

### సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### తొర్రూరును దత్తత తీసుకుంటా

### మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తొర్రూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



అధికార పార్టీతోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమని,దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని రాష్ట్ర గృహ రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అన్నారు. శనివారం తొర్రూర్ మున్సిపాలిటీలో 16 వార్డుల అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగు లలో మంత్రి మాట్లాడుతూ తోరూర్ మున్సిపాలిటీనీ దత్తత తీసుకొని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ఇక్కడ ఉన్న బిఆర్ఎస్ మాజీ మంత్రి ఇంకా అధికారంలో ఉన్నామని భ్రమతో అన్ని హామీలు ఇస్తుండడం సిగ్గుచేటని అన్నారు అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను, దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని రెండవ దశలో మరి కొంతమందికి ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారుకా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం, రేషన్ కార్డులు అందించామని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కట్టించి చూపించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించి పేదలకు అండగా నిలిచామని తెలిపారు.గతంలో మున్సిపల్ లో కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలిస్తే ఆ వార్డుల్లో ఒక్క రూపాయి గత ప్రభుత్వం ఇవ్వ లేదని తెలిపారు. పట్టణాలు,గ్రామాలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు, మున్సిపాలిటీ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు ప్రతిపక్ష పార్టీకి అవకాశం ఇస్తే పట్టణ అభివృద్ధి ఆగిపోతుందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లు ఇచ్చామని పాలకుర్తి నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని మున్సిపాలిటీలో 550 ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్ల స్థలాలతో పాటు, ఇందిరమ్మ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు పేదవాడికి మంచి చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు....అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని అన్నారు మున్సిపాలిటీల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పనులు చేపడుతుందని తెలిపారు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు సోమరాజశేఖర్, హమ్యా నాయక్, మేకల కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద

వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త : 7 ఫిబ్రవరి.



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్లు, సీల్స్, స్టేషనరీ, పోలింగ్‌కు అవసరమైన ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి పోలింగ్ ముగిసే వరకు ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎన్నికల సామగ్రి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూములు, పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.అలాగే ఎన్నికల విధుల్లో నియమితులైన సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎన్నికల శిక్షణలో ఇచ్చిన సూచనలను పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్, ఆర్డీఓ కార్యాలయ డిఎఓ ఫణి కుమార్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఓ (ప్రిసైడింగ్ ఆఫీసర్లు), ఏపివోలు (అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు) కు సంబంధించిన రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ మాట్లాడుతూ..ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత పిఓలు, ఏపివోలపై ఉందని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఎదురయ్యే పరిస్థితులు, ఓటింగ్ యంత్రాల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, ఎన్నికల నిబంధనలపై అధికారులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా పోలింగ్ నిర్వహించాలని, ఎలాంటి చిన్నపాటి పొరపాట్లు కూడా జరగకుండా అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోనా, మాస్టర్ ట్రైనర్లు, పిఓలు, ఏపివోలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్ టీచర్లకు జీరోవన్‌జీరో పద్దుద్వారా జీతాలు చెల్లించాలి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**

ఆదర్శ పాఠశాలలో మోడల్‌స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం క్యాలేండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రావు మాట్లాడుతూ మోడల్‌స్కూల్ టిజిటి టీచర్లకు నోషనల్ సర్వీస్ జూన్ 2013 నుంచి వర్తింపచేయాలని జీరోవన్‌జీరో పద్దుద్వారా జీతాలు చెల్లించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు, జయశ్రీ, వినీల, సౌజన్యప్రియ, రుద్రమదేవి, షహనా సుల్తానా, కందగట్ల గణేష్, దారంశ్రీను, రాజు, శశికుమారి, మాలతి, సురేఖ, లలిత, రవి, రేణుక పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందచేత



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 13నుంచి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను సర్పంచ్ నీల కవిత మురళి, ఈవో చిందం వంశీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గంగం సతీశ్‌రెడ్డి, ఆలయ ప్రధానపూజారి ఓంనమః శివాయ, సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి అందించారు. నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాలను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున భక్తులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వినియోగదారులు సహకరించాలి

### - విద్యుత్ ఏఈ మన్నెరాజు

**నర్మెట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ మరమ్మతుల పనుల కారణంగా ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మన్నెరాజు శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

## కబడ్డీలో విద్యార్థుల ప్రతిభ

**తరిగొప్పుల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**



విద్యార్థులు కబడ్డీలో ప్రతిభ కనపరిచి విజేతలు కావడం అభినందనీయమని తరిగొప్పుల మండల విద్యాధికారిని నెల్లుట్ల జానకి అన్నారు. సీఎం కప్ జనగామ నియోజకవర్గం స్థాయి కబడ్డీ పోటీలలో పీఎం శ్రీ తరిగొప్పుల ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతిని గెలుపొందరని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు శిక్షణఇచ్చి కృషి చేసిన పీడీ పెండ్లి సుమలత, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందన్ని సన్మానించారు.

# సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానాలు..

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 13నుంచి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శనివారం ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రికను ఆలయ చైర్మన్ మాల్లరెడ్డి, ఈవో చిందం వంశీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి ఓంనమశ్శివాయ, సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి అందించి ఆహ్వానించారు. నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాలను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున భక్తులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### - కొమ్మూరిని ఆహ్వానించిన చైర్మన్



**మల్లారెడ్డి..:**

బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 13నుంచి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శనివారం మాజీ ఎమ్మెల్యే, మాజీ డిసిసి, కాంగ్రెస్ పార్టీ జనగామ ఇన్‌చార్జ్ కొమ్మురి ప్రతాప్‌రెడ్డిని ఆలయ చైర్మన్ మాల్లరెడ్డి, ఈవో చిందం వంశీ ఆధ్వర్యంలో



ఆలయ ప్రధాన పూజారి ఓంనమశ్శివాయ, సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి ఆహ్వాన ప్రత్రిక అందించి ఆహ్వానించారు. నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాలను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేం దుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున భక్తులు హాజరవుతారని చెప్పారు.

## మట్టినమూనాల సేకరణపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మోడల్‌స్కూల్లో నేలల సంరక్షణ మట్టి నమూనాల సేకరణపై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మట్టి నమూనా సేకరించే విధానంతోపాటు రైతులు మట్టి నమూనా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి పంట పొలాల దగ్గర నుంచి 50నమూనాలు సేకరించి స్కూల్ ఇన్‌చార్జికి పంపిస్తారని, ఆ నమూనాలను పరీక్షించి ఫలితాలను రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి, మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జనగాం అపర్ణ, స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్, సిబ్బంది, వ్యవసాయ శాఖ ఏఈవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుక్కల నిర్మూలనకు చర్యలు



**తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త**

తల్లాడ మేజర్ పంచాయితీలో విచ్చలవిడిగా కుక్కలు ప్రజలపై దాడులు చేస్తున్నాయని వాటి నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు తెలిపారు. శనివారం సర్పంచ్‌గా ఎన్నికయ్యాక తొలిసారిగా పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించబోమని పెంపుడు కుక్కల విషయంలో యజమానులు తమ కుక్కలను బయటకు రాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో ఎస్‌ఈ చే అంబులెన్స్ ప్రారంభం



**తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడం కోసం సత్తుపల్లి డివిజన్‌లో విద్యుత్ అంబులెన్స్‌ను విద్యుత్ శాఖ ఎస్‌ఈ ఇ. శ్రీనివాసచారి ప్రారంభించారు. శనివారం సత్తుపల్లి డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు 24 గంటల విద్యుత్ సమస్యలపరిష్కారానికి అంబులెన్స్ ఎంతో దోహదపడు తుందన్నారు. 24గంటలు అందుబాటులో ఉంటూ అనుకోకుండా బ్రేక్ డౌన్ సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం కోసం వినియో గదారులకు ఇబ్బంది కలగకుండా సిబ్బంది త్వరితగతిని అందు బాటులోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిఈ ఎల్. రాము లు, తల్లాడ ఏడిఈ ఎన్. సతీష్, ట్రాన్స్ కో ఏఈ రాయల ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## 11 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీస్‌లు

**తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త**

ఉపాధి హామి పథకంలో మంజూరైన పనులను కూలీల చేత చేయించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబించిన 11 మంది పంచాయితీ కార్యదర్శులకు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లకు తల్లాడ ఎంపిడిఓ శ్రీధర్ రాజు షోకాజ్ నోటీస్‌లు జారీచేశారు. గ్రామపంచాయితీలకు మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయకపోవడం, గ్రామాల్లో పనులు లేకున్నా పక్క గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించాల్సిన కార్యదర్శులు కొందరు పనులను నిర్లక్ష్యం చేస్తూండగా ఇటీవల ఎంపిడిఓ చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో కొంత మంది కార్యదర్శులు లక్ష్యాలను చేరుకోగా మరి కొంత మంది కార్యదర్శులు పార్ట్ టైం ఉద్యోగుల మాదిరిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రంగం బంజర, అంబేద్కర్ నగర్, మంగాపురం, రేజర్ల, పినపాక, లక్ష్మీపురం, గొల్లగూడెం, కొడవటిమెట్ట, మల్సూరు తండా, నూతనకల్ గ్రామపంచాయితీ కార్యదర్శులకు నోటీస్‌లు అందజేశారు. ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఎంపిడిఓలకు కలెక్టర్ మెమోలు జారీచేయడంతో ఎంపిడిఓ సీరియస్‌గా పంచాయితీ కార్యదర్శులపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

## కాంగ్రెస్ నాయకుల ప్రలోభాలు షురూ..

**కోదాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలో అధికార కాంగ్రెస్ పార్టీ ఓటర్లను కొనుగోలు చేసేందుకు ప్రలోభాలకు పాల్పడుతున్నారు. శనివారం బాలాజీ నగర్ లో ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఓటర్లను ప్రలోభపరిచేందుకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. విషయం తెలిసిన ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు శ్రీకాంత్, సురేష్ లు అక్కడికి వెళ్లి పంపిణీ దృశ్యాలను చిత్రీకరిస్తుండగా తప్ప తాగిన కాంగ్రెస్ కార్యకర్తలు విచక్షణ రహితంగా దాడులు చేశారు.

## సాంస్కృతిక సారథులు యువకులు

**ఫిబ్రవరి 07, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:జానపద సాహిత్య సాంస్కృతిక కళలను భవిష్యత్ తరాలకు అందించే సాంస్కృతిక వారధులు యువకులేనని కాకతీయ యూనివర్సిటీ సమాజ శాస్త్ర ప్రొఫెసర్ స్వర్ణలత పిలుపునిచ్చారు. యువజన వ్యవహారాల శాఖ కేంద్ర ప్రభుత్వంమేరా యువ భారత్ డిపార్ట్మెంట్ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండలోని బాలసముద్రంలో గల యూత్ హాస్టల్లో ఐదు రోజుల పాటు కేరళ రాష్ట్రానికి చెందిన యువత యువకులతో యువజన సమ్మేళన కార్యక్రమం గత మూడు రోజుల నుండి జరుగుతుంది. మూడవరోజు కార్యక్రమంలో భాగంగా కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు సైన్ కళాశాల (కిట్స్) లో కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ మరియు కేరళ రాష్ట్రానికి చెందిన జానపద సాంస్కృతిక కళలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో కేరళ రాష్ట్రం నుంచి 37 మంది యువతి, యువకులు కేరళ సాంస్కృతిక కళలను ప్రదర్శించగా, కిట్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తెలంగాణ కళలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మీరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వే చింతల అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ సమాజ శాస్త్ర ప్రొఫెసర్ స్వర్ణలత హాజరై మాట్లాడుతూ ఇలాంటి అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాల ద్వారా ఒక రాష్ట్రంలోని సంస్కృతి సంప్రదాయాలు మరియు ఆహారపు అలవాట్లు, కట్టుబాట్లు లాంటి అనేక విషయాలు మరోక రాష్ట్రానికి చాలా బాగా అర్థం అవుతాయి అని, ఒక రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను మరొక రాష్ట్రం గౌరవించవలసిన అవసరం



ఉందని, దీనివల్ల జాతీయ సమైక్యత, సోదర భావం, భిన్నత్వంలో ఏకత్వం లాంటి విషయాలు యువతకు అలవాడతాయని చెప్పారు. కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, స్టూడెంట్ అఫైర్స్ డిన్ డాక్టర్.కే. శ్రీధర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అఫిసర్ డాక్టర్. సతిష్ చంద్ర, మై భారత్ ఏపిఏ బానోత్ దేవి లాల్, మై భారత్ వాలంటీర్లు నవిన్ యాదవ్ , సురేష్, మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కేరళ బృందం కొత్తవాడలోని జరీ వస్త్రాల తయారీ విధానాన్ని తెలుసుకొని , చారిత్రక నగరమైన ఓరుగల్లు కోటను సందర్శించి, అక్కడనుండి రంగసాయిపేట లోని వారాహి హోం ఫుడ్ లో పిండి వంటల తయారీ విధానాన్ని తెలుసుకొన్నారు.

## ప్రతి ఒక్కరూ శ్రమదానంలో పాల్గొనాలి

**ఫిబ్రవరి 07, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ప్రతి ఒక్కరూ శ్రమదానంలో చురుకుగా పాల్గొని తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ అన్నారు. శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ యువతి-యువకులతో కలిసి పబ్లిక్ గార్డెన్ పరిసరాలలో శ్రమదానంలో పాల్గొని, పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ, వరంగల్‌ను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ



భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ కోఆర్డినేటర్ అన్వేష్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, జీడబ్ల్యూఎంసీ అధికారులు, ఇతర శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో యువతి, యువకులు పాల్గొన్నారు.

## విధులపై నిరక్ష్యం

**అంగన్వాడి టీచర్ల ఇష్టారాజ్యం**



**నడికూడ,ఫిబ్రవరి 07(ప్రభత వార్త ):**

నడికూడ మండల పరిధిలోని చర్లపల్లి గ్రామ అంగన్వాడి మూడవ సెంటర్ టీచర్ శీలం సరిత, నాలు గవ సెంటర్ మంజుల లు విధులు నిర్వర్తిస్తున్నారు. మూడవ సెంటర్ లో పది మంది పిల్లలు ఉండగా.. ఒకరు కూడా హాజరు కాలేదు. నాలుగవ సెంటర్ లో ఎనిమిది మంది పిల్లలు ఉండగా ఇద్దరు పిల్లలు హాజరయ్యారు. స్థానికుల సమాచారం మేరకు.. అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ లు సమయ పాలన పాటించడం లేదని వెల్లడిం చారు. సమయం ప్రకారం సెంటర్ లు తీయకపోవడంతో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని పలువురు ఆరోపిస్తున్నారు. మెనూ ప్రకారం



విద్యార్థులకు ఆహారాన్ని అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు నిలదీయ గా .. మీరు ఏం చేసుకుంటారో చేస్కోండి. అని దుర్భాషలాడు తున్నారని తెలిపారు. పిల్లలకు అందించే పోషకాహారంలో లోపాలు ఉండడంతో అనారోగ్యం పాలవు తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆహారం విష యంలో నాణ్యత, పరిశుభ్రత పాటించి, పిల్లల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ స్తులు కోరుతున్నారు. అంగన్వాడి భవనం పరిసరాలు కూడా అపరి శుభ్రంగా ఉండి, పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో పిల్లల ఆరోగ్యం పై తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. అంగన్వాడి టీచర్ల పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం అంగన్వాడి సూపర్వైజర్ కే. శ్రీదేవి ని వివరణ కోరగా.. అంగన్వాడిలో సమయ పాలన పాటించాలని, మెనూ ప్రకారం పిల్లలకు పోషకాహారాలు అందించాలని తెలిపినట్లు చెప్పారు. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఉన్నాయని, వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అన్నారం లోని శ్రీరామ ఫెర్టిలైజర్ లైసెన్స్ సస్పెండ్

**తుంగతుర్తి . ఫిబ్రవరి 7.(ప్రభాత వార్త):**

పరిధిలోని అన్నారం గ్రామంలోని శ్రీరామ ఫర్టిలైజర్ దుకాణం లైసెన్సు సస్పెండ్ చేసినట్లు ఏ డి ఏరమేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూరియా అమ్మకాలను యాప్ ద్వారా బుక్ చేసిన తర్వాత అమ్మాలని నియమాల్ని పెట్టిన ఆ నియమాలను అతిక్రమించి యాప్ లో బుక్ చేయకుండానే అమ్మిన కారణంగా లైసెన్స్ సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఏ డీలర్ అయినా. యూరియా యాప్ లో రైతులు బుక్ చేసుకున్న తర్వాతనే తన ఈపాస్ మిషన్ ద్వారా నమోదు చేసి రైతులకు విక్రయించాల్సి ఉంటుందన్నారు. చాలామంది ఈ విధానాన్ని అమలు చేయకపోవడం సరికాదన్నారు .ప్రతి దుకాణం యజమాని రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని స్టాక్ రిజిస్టర్ సరిపోయే విధంగా ఉండాలని తెలిపారు. మందులను కూడా నమోదు చేసి ఉంచాలన్నారు లైసెన్స్ డీలర్ ల వద్దనే పురుగుమందులను కొనుగోలు చేయాలని తెలిపారు .ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా యూరియాను కానీ పురుగుల మందులను కానీ విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## పులుకుర్తి లో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహనా కార్యక్రమం




దామెర ఫిబ్రవరి 7,( ప్రభాతవార్త, పులుకుర్తి గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ కళాశాల వరంగల్ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకృష్ణ, హార్టికల్చర్ శాస్త్రవేత్తలు డాక్టర్ రాంబాబు, రైతులు కాసేట్టి లక్ష్మణ్ ,పెరక సత్యం, గోపు రమేష్,ఎడ్ల గోపాల్, గన్ను వెంకటేశ్వర్లు, బొల్లం లక్ష్మణ్, ఏఈవో రామకృష్ణ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఆయిల్ ఫామ్ పెంపకం పై సబ్సిడీకి సంబంధించిన విషయాలను రైతులకు వివరిస్తూ ఆయిల్ ఫామ్ తోటల పెంపకం మరియు యాజమాన్య పద్ధతులు ఎరువుల యాజమాన్యం,నీటి యాజమాన్యం, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు ముందస్తుగా తెలియజేయడం జరిగింది.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తరలించొద్దు

**తుంగతుర్తి. ఫిబ్రవరి 7. ప్రభాతవార్త.**




కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్షల ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ సంఘం అసిస్టెంట్ సెక్రెటరీ కయూమ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ తుంగతుర్తి ప్రాంతంలో సరైన వసతులు లేవనే సాకుతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను వేరే ప్రాంతానికి తరలిస్తామంటే ఊరుకునేలేదని హెచ్చరించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు నూతన ప్రభుత్వ భవనాన్ని మంజూరు చేయాలని సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తడకమళ్ళ రవికుమార్, గొపగాని రమేష్, నారాయణదాసు నాగరాజు, ఉప్పుల నాగమల్లు బొజ్జ సాయికిరణ్, సాయి కృష్ణ , మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**మద్దిరాల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ వీరన్న తెలిపారు. మండల పరిధిలోని గోరెంట్ల స్టేజ్ వద్ద జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన శీలం లక్ష్మయ్య అను వ్యక్తి తన సొంత ట్రాక్టర్ గిబి29 1616తో జాజిరెడ్డిగూడెం నుండి గోరెంట్ల గ్రామం కు ఇసుక తరలిస్తుండగా గోరెంట్ల స్టేజ్ వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు